# కొత్త గనులతో సింగరేణికి నూతన జవసత్వాలు





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 16 ఆగస్టు 2026 పేజీలు : 8

- ఊరూరా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- మంచిర్యాలలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు, ఆసిఫాబాద్‌లో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ జెండాల ఆవిష్కరణ
- హాజరైన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ ఉద్యోగులుకు ప్రశంసా పత్రాలు

# ముువ్వన్నెల రెపరెపలు





ఊరూరా స్వాతం త్ర దినోత్సవ వేడుకలు కనుల పండువగా సాగాయి. శనివారం ఉదయం జయజయ నినాదాల నడుమ మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. మంచిర్యాలలోని నస్పూర్ కలెక్టరేట్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు, ఆసిఫాబాద్‌లోని కలెక్టరేట్, పరేడ్ గ్రౌండ్‌లో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

## ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యం



రక్షణలో శ్రీరాంపూర్ ఏరియా అగ్రగామి
56 వార్షిక భద్రతా ఉత్సవాల్లో 19 బహుమతులతో నంబర్‌వన్



## మా మండలానికి వెళ్లే మట్టి రోడ్లు మంచిగా లేకపాయే !



# మా మండలానికి వెళ్లి మట్టి రోడ్లు మంచిగా లేకపాయే !



**కొమురం భీం జిల్లా బ్యూరో ప్రతినిధి (వాంకిడి) ఆగస్టు 15 ప్రజా జ్యోతి** స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా కొమురం భీం జిల్లా కేంద్రంలోని గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పల్లెల నుంచి మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లే అనేక మట్టి రోడ్లు అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమైతే పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది మట్టి రోడ్లపై వర్షపు నీరు నిలిచి గుంతలు ఏర్పడటం రోడ్లు బురదమయంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు ఆటోలు ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం మండల కేంద్రాలకు వెళ్లే ప్రజలు సైతం ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు

**మట్టి రోడ్లకు శాశ్వత పరిష్కారం ఏదీ ?**

ఏళ్ల తరబడి ఇదే సమస్య కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు ప్రతి వర్షాకాలంలో తాత్కాలిక మరమ్మతులు చేయడం కొద్దిరోజులకే రోడ్లు మళ్లీ అధ్వానంగా మారడం పరిపాటిగా మారిందని ఆరోపిస్తున్నారు గిరిజన గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని మట్టి రోడ్లను శాశ్వత ప్రాతిపదికన మెరుగుపరచి అవసరమైన చోట సీసీ రోడ్లు బీటీ రోడ్లుగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు పల్లె రోడ్లు బాగుపడితేనే పల్లె ప్రజల ప్రయాణ ప్రగతి సాధ్యమవుతుందని ప్రభుత్వం వెంటనే రహదారి సమస్యపై దృష్టి సారించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**లక్షెట్టిపేట, ఆగస్టు 15(ప్రజాజ్యోతి) :** మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాల్లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పట్టణంలోని జాతీయ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లో సీఐ రమణ మూర్తి, మున్సిపాలిటీ లో చైర్ పర్సన్ దొంత అంజలి, బీ ఆర్ ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు తమ కార్యాలయాల్లో, ఐకేపీ కార్యాలయంలో ఏపీఏం భూమక్క, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏ ఓ శ్రీకాంత్, ఏంపీడీఓ కార్యాలయంలో మధుసూదన్, ఏంఈఓ శైలజ, ఐక్య వ్యాపార సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు మైలారపు సుధాకర్, పలు గ్రామాల్లో సర్పంచ్ లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు జెండా ఎగురవేసి వందనం చేశారు. డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సంతోష్ మహాత్మ జెండా ఎగురవేసి వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో



తహసీల్దార్ దిలీప్ కుమార్ జెండా ఎగురవేసి వందనం చేశారు. ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు బోనగిరి కుమార్ జెండా ఎగురవేసి వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లు సామాజిక వైద్యులు

**--సామాజిక బాధ్యతలో అటుపోట్లు సహజం.**

**--ప్రజాస్వామ్యంలో పాత్రికేయవృత్తి కత్తిమీద సాములాంటిది.**

**--ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలో అధ్యక్షులు కుమార్ దిశ నిర్దేశం**

**లక్షెట్టిపేట, ఆగస్టు 15(ప్రజాజ్యోతి) :** జర్నలిస్ట్ లు సామాజిక వైద్యులు అని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బోనగిరి కుమార్ అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ భవన్ లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా దూడ సందీప్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా చీకటి తిరుపతి, కోశాధికారిగా వొజ్జల(చింతల) శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా బోనగిరి మహేష్, ఉపాధ్యక్షులుగా కొండజీ శ్రీనివాస్, బోరె రమేష్, ప్రధాన సలహాదారులుగా నేరెళ్ల లక్ష్మీ రాజం, సలహాదారులుగా మల్యాల సంతోష్, పిట్టల రాకేష్, ప్రచార కార్యదర్శిగా చీకటి సాయి కిరణ్ లను ఎన్నుకున్నారు. 2026 నుంచి 2028 వరకు నూతనంగా ఎన్నికైన ఈ కార్యవర్గానికి పలువురు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల పాత్ర మరువలేనిదని వివరించారు. పాత్రికేయ వృత్తి కత్తిమీద సాము లాంటిదన్నారు.



సామాజిక బాధ్యతతో పని చేసే పాత్రికేయులు తమ జీవితంలో ఎదురయ్యే కష్ట, నష్టాలకు బెదిరిపోవద్దన్నారు. మహాత్మ గాంధీ చెప్పినట్లు సేవా గుణంతో పాత్రికేయులుగా పని చేయాలని నూతన కమిటీకి, సభ్యులకు సూచించారు. సమాజం కోసం పని చేసే క్రమంలో ఎన్నో రకాల ఇబ్బందులుంటాయని తెలిపారు. పాత్రికేయునిగా మన వంతు కర్తవ్యం నిర్వర్తిస్తే సమాజ సేవ చేసినట్లేనని మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తిరుపతి, ప్రసాద్, శ్రీనివాస్, రాజశేఖర్, నారాయణ తదితరులున్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఎంపీవో అవార్డు అందుకున్న ఉమర్ షరీఫ్



**జన్నారం,ఆగస్ట్15(ప్రజాజ్యోతి)**విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను జన్నారం మండల ఉత్తమ ఎంపీవో అవార్డు ను ఉమర్ షరీఫ్ అందుకున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జన్నారం మండల పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న ఆయనకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతులమీదుగా ప్రశంసా పత్రం మరియు షీల్డ్ అందజేశారు.ఆయన కృషి, నిబద్ధత,సమన్వయంతో పంచాయతీ పాలనను మెరుగుపరిచిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.ఈ పురస్కారం ఆయన అంకితభావానికి నిదర్శనమని అధికారులు కొనియాడారు.సేవే లక్ష్యంగా పని చేస్తే ప్రజల హృదయాల్లో నిలిచిపోతారు అని అవార్డు స్వీకరించిన సందర్భంగా ఉమర్ షరీఫ్ తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మండల అధికారులు,నాయకులు ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాంకిడిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి: గుర్నూలే మెంగజీ**



**ఆసిఫాబాద్ , ఆగస్టు 15 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్నూలే మెంగజీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుర్నూలే మెంగజీ మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు, త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందన్నారు. అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం, మండల అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి సెండే హనుమతు, ఉపాధ్యక్షులు పేంటు, సమేల రమేష్, కొడప మారుతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ డోకొండ మహేష్, వాంకిడి ఉప సర్పంచ్ దీపక్ ముండే, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కాంలేష్ (బంటి), సీనియర్ నాయకులు పోర్ల శంకర్, గుండయ్య, జాడి సోమా, సుజ్జు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి, తడకల ఇంట్లోనే బతుకు?

## రెండో జాబితాలోనైనా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వేడుకోలు



**ఆసిఫాబాద్ , ఆగస్టు 15 ప్రజా జ్యోతి** పేదరికం కారణంగా పక్కా ఇల్లు నిర్మించుకోలేక మట్టి, తడకల ఇంట్లో కుటుంబంతో కలిసి జీవనం సాగిస్తున్న ఓ నిరుపేద మహిళ ఇందిరమ్మ ఇల్లు కోసం అధికారులను వేడుకుంటున్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తన పేరు లేకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఖైరి గ్రామానికి చెందిన మొహార్లే సవిత తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం ఖైరి గ్రామపంచాయతీ పరిధిలో నివసిస్తున్న సవిత కుటుంబం ప్రస్తుతం కనీస వసతులు లేని మట్టి, తడకల ఇంట్లో జీవనం సాగిస్తోంది. వర్షాకాలం వచ్చిందంటే తమ పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం కురిసిన సమయంలో ఇంట్లోకి నీరు చేరడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని తెలిపారు. ఇంటి గోడలు, పైకప్పు ఎప్పుడు కూలిపోతాయోననే భయంతో జీవించాల్సి వస్తోందని కన్నీటి పర్యంతమయ్యారు.

**పక్కా ఇల్లు నిర్మించుకునే స్థోమత లేదు**

తాము అత్యంత నిరుపేద కుటుంబానికి చెందినవారమని సవిత పేర్కొన్నారు. రోజువారీ అవసరాలు తీర్చుకోవడమే కష్టంగా ఉన్న పరిస్థితుల్లో సొంతంగా పక్కా ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత తమకు లేదన్నారు. ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇల్లు మంజూరైతేనే తమ కుటుంబానికి భరోసా కలుగుతుందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సరైన నివాస వసతి లేక ఇబ్బందులు పడుతున్నామని, కనీసం ప్రభుత్వం అందించే పథకం ద్వారా అయినా సొంతింటి కల నెరవేరుతుందని ఆశించామని చెప్పారు.

**'మా పరిస్థితిని చూసైనా కనికరించండి'**

మొదటి జాబితాలో తన పేరు లేకపోవడంతో నిరాశకు గురయ్యా నని సవిత తెలిపారు. తమ ఇంటి పరిస్థితిని అధికారులు స్వయంగా పరిశీలించాలని కోరారు. ఇంటి గోడలు, పైకప్పు పరిస్థితి చూస్తే తమ దుస్థితి అర్థమవుతుందని అన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాలోనైనా తన పేరును చేర్చి ఇల్లు మంజూరు చేయాలని అధికారులను వేడుకున్నారు.తమలాంటి అర్హులైన నిరుపేద కుటుంబాలను గుర్తించి ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయం అందించాలని కోరారు. పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హత ఉన్న తమ కుటుంబానికి కూడా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తమ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని సవిత కోరారు.

# డీసీసీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన ఆత్రం సుగుణక్క

**ఆసిఫాబాద్, ఆగస్టు 15 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాకు వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకో వాలని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజాస్వామ్య, లౌకిక విలువలను కాపాడాలని సూచించారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్,




మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాపర్తి మురళి, పట్టణ అధ్యక్షుడు కాశీఫ్ హష్మీ, డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రావు, కార్యదర్శి నాంపల్లి శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, కౌన్సిలర్ జాడి వినోద్, రాజంపేట వార్డు సభ్యురాలు లావణ్య, ఏఎంసీ డైరెక్టర్లు మారుతి, జక్కయ్య, విశ్వనాథ్, నైతం రామచందర్, మాజీ సర్పంచ్ కాశయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగర్వాడలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కేరమెరి, ఆగస్టు 15:ప్రజా జ్యోతి** కేరమరి మండలం అగర్వాడ గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపం చాయతీ సర్పంచ్ వద్దురే రోజా సోనాజి జాతీయ జెండాను ఆవిష్క రించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. కార్య క్రమంలో గ్రామకార్యదర్శి ఉపాధ్యాయులు, యువజన నాయకులు,



గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

సమరయోధుల త్యాగాలను స్మరించుకున్న బీఆర్ఎస్ నాయకులు



**ఆసిఫాబాద్ , ఆగస్టు 15 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ ఇన్‌చార్జి డా. పారుపల్లి అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకు లు కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీ య పతాకానికి వందనం చేసి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలు, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని నాయకులు అన్నారు. సమాజ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు, సర్పంచ్ చునార్కర్ సతీష్, మాజీ సర్పంచ్ బందే తుకా రాం, మాజీ ఎంపీటీసీ సభ్యులు వినోద్, బందే నాందేవ్, యువజ న నాయకులు అశుతోష్, అహ్మద్, శ్రీను, అంకిత్, రాహుల్‌తో పా టు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం స్వీ ట్లు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# అస్థికల నిమజ్జనానికి వచ్చి నదిలో మునిగి మృతి..



**బాసర, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** తాత అస్థికల నిమజ్జనానికి బాసర గోదావరి నదికి వచ్చిన యువకుడు ప్రమాదవశాత్తు నదిలో మునిగి మృతి చెందిన ఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. బాసర స్టేషన్ హౌస్ ఆఫీసర్ దీపక్ తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్‌కు చెందిన శ్రీవత్స క్రిష్ తాత శు క్రవారం మృతి చెందాడు. తాత అంత్యక్రియలు పూర్తిచేసిన అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అస్థికలను నదిలో నిమజ్జనం చేసేందుకు బాసర గోదావరి నది వద్దకు వచ్చారు. అస్థికలను నిమజ్జనం చేస్తుండగా శుక్రవారం అర్ధరాత్రి సమయం లో ప్రమాదవశాత్తు కాలు జారి శ్రీవత్స క్రిష్ గోదావరి నదిలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న గజ ఈతగాళ్లు గాలింపు చేపట్టి శనివారం ఉదయం మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ దీపక్ తెలిపారు.

# టోల్‌గేట్ వద్ద పార్కింగ్ యార్డు నిరుపయోగం

**లక్షలాది ప్రజాధనం వెచ్చించి నిర్మించినా వినియోగంలోకి రాని వైనం**

**హైవేపై భారీ వాహనాల పార్కింగ్‌తో ప్రమాదాల ముప్పు**

**పార్కింగ్ యార్డును వెంటనే అందుబాటులోకి తేవాలి: సీపీఐ**

**ఆసిఫాబాద్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని టోల్‌గేట్ సమీపంలో నిర్మించిన పార్కింగ్ యార్డు నిరుపయోగంగా మారడంపై భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన పార్కింగ్ యార్డును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాకపోవడంతో ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయని విమర్శించారు. పార్కింగ్ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో లారీలు, ఇతర భారీ వాహనాలను జాతీయ రహదారిపైనే నిలిపివేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొయిరే ప్రకాష్, మండల కార్యదర్శి కొదురుపాక మహేష్ మాట్లాడుతూ.. టోల్‌గేట్ సమీపంలో వాహనాల కోసం ప్రత్యేకంగా పార్కింగ్ యార్డును నిర్మించినప్పటికీ ప్రస్తుతం అది ఎలాంటి ఉపయోగానికి నోచుకోవడం లేదన్నారు. యార్డు ఉన్నప్పటికీ అధికారులు, సంబంధిత సంస్థల నిర్లక్ష్యం కారణంగా వాహనదారులు దాన్ని వినియోగించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. దీంతో జాతీయ రహదారిపై లారీలు, భారీ వాహనాలను ఇష్టానుసారంగా నిలిపివేస్తున్నారని ఆరోపించారు. హైవేపై వాహనాలను నిలిపివేయడం వల్ల రహదారిపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో భారీ వాహనాలు రోడ్డుపక్కన నిలిపి ఉంచడంతో ఇతర వాహన దారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రహదారిపై వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో పార్కింగ్ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ఇదిలా ఉండగా, పార్కింగ్ యార్డు నిర్వహణపై కూడా సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ప్రాంగణం



మొత్తం పిచ్చిమొక్కలతో నిండిపోయిందని సీపీఐ నాయకులు తెలిపారు. ప్రజా అవసరాల కోసం నిర్మించిన పార్కింగ్ యార్డు ఇలా నిరుపయోగంగా ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. యార్డును శుభ్రం చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి వాహనదారులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.టోల్‌గేట్ సమీపంలోని పార్కింగ్ యార్డును తక్షణమే పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని హైవేపై భారీ వాహనాల పార్కింగ్‌ను నియంత్రించాలని వారు కోరారు. లారీలు, ఇతర భారీ వాహనాలను నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యపై అధికారులు, ఐదీూ కంపెనీ కాంట్రాక్టర్ వెంటనే స్పందించి పార్కింగ్ యార్డును అందుబాటులోకి తీసుకురావాలని, లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా హైవేపై వాహనాల పార్కింగ్‌ను కొనసాగిస్తే తీవ్ర స్థాయిలో నిరసనలు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మండోకర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తితో మంచి మార్గంలో పయనించాలి



ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ

**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**మంచిర్యాల, 15, ఆగస్టు (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య స్ఫూర్తితో మంచి మార్గంలో పయనించాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ అన్నారు .తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు అభివాదం చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వహీదా, ఐక్యుఎసి కోఆర్డినేటర్ కె. సరిత, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో విద్యార్థినులకు వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్, పాటలు, చిత్రలేఖనం, డిబేట్ తదితర పోటీలను నిర్వహించారు. ఆయా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థినులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థినులు వివిధ రకాల పిరమిడ్ ఆకృతులను ప్రదర్శిస్తూ జాతీయ జెండాకు అభివాదం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులు ఉత్సాహంగా



పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. దేశభక్తి గీతాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనకు స్వేచ్ఛ లభించిందని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. సమాజంలో జరిగే దోపిడీని అణచివేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఏది మంచి, ఏది చెడు అనే విషయాన్ని తెలుసుకుని చెడు మార్గాలకు దూరంగా ఉంటూ మంచి మార్గం వైపు పయనించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతను అలవర్చుకుని భవిష్యత్తులో దేశాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. జ్యోతి, యూనిట్--1 కోఆర్డినేటర్ ఎం.డి. రిజ్వానా, యూనిట్--2 కోఆర్డినేటర్ ఎస్. సత్యరాణి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకుల సమన్వయంతో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్,ఫార్మసిస్టులకు ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రాలు



**ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఏటా జిల్లా స్థాయిలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చే ప్రశంస పత్రాల్లో భాగంగా నిర్మల్ జిల్లాలో శనివారం నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన ఉత్తమ ఉద్యోగులుగా డాక్టర్ వంశీ మాధవ్ కు ఉత్తమ జిల్లా ఫార్మసిస్టుగా కుమారం శ్రీనివాసాచార్యులకు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వ చీఫ్ విప్ వేముల వీరేశం చేతుల మీదుగా పొందారు ఈ సందర్భంగా ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఇద్దరు ఉద్యోగులకు ఉత్తమ ప్రశంస పత్రాలు రావడం పట్ల ఆసుపత్రి సూపరిండెంట్ స్వర్ణ రెడ్డి తో పాటు పలువురు సహా ఉద్యోగులు సిబ్బంది తదితరులు అభినందించారు

## మూడు దశాబ్దాలుగా జీరో యాక్సిడెంట్..

**సర్దార్ శ్రీనివాస్‌రావుకు ఘన సత్కారం**




**మంచిర్యాల, 15,ఆగస్టు (ప్రజాజ్యోతి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌కే-5 భూగర్భ గనిలో సీనియర్ మైనింగ్ సర్దార్‌గా విధులు నిర్వహిస్తున్న అవిరినేని శ్రీనివాస్‌రావును శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ చేతుల మీదుగా లి“బెస్ట్ యాక్సిడెంట్ ఫ్రీ సూపర్‌వైజర్”లిగా ప్రత్యేకంగా సన్మానించారు. 56వ వార్షిక భద్రతా ఉత్సవాల కమిటీ సూచనల మేరకు శ్రీనివాస్‌రావుకు ఈ గౌరవం దక్కింది. 1995 నుంచి ఇప్పటివరకు సుమారు 32 ఏళ్లుగా మైనింగ్ సర్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన తన సుదీర్ఘ సేవా కాలంలో ఒక్క మైనింగ్ ప్రమాదం కూడా చోటుచేసుకోకుండా జీరో యాక్సిడెంట్ రికార్డును కొనసాగించారు. గనిలోని పనిప్రదేశాల్లో బాధ్యతాయుతమైన సర్దార్‌గా భద్రతా నిబంధనలు, రక్షణ సూత్రాలను కచ్చితంగా పాటిస్తూ విధులు నిర్వహించినందుకు ఆయనను ఉత్తమ ప్రమాద రహిత సూపర్‌వైజర్‌గా ఎంపిక చేశారు. భూగర్భ గనుల్లో నిరంతరం ప్రమాదాల అంచున విధులు నిర్వహించాల్సి ఉంటుందని, అలాంటి పరిస్థితుల్లో మూడు దశాబ్దాలకు పైగా ఒక్క ప్రమాదం కూడా చోటుచేసుకోకుండా జీరో యాక్సిడెంట్ రికార్డును కాపాడుకోవడం ఆయన క్రమశిక్షణ, అప్రమత్తత, విధుల పట్ల నిబద్ధతకు నిదర్శనమని తోటి ఉద్యోగులు, అధికారులు కొనియాడారు. ఈ సందర్భంగా జీఎం చేతుల మీదుగా సత్కారం అందుకున్న అవిరినేని శ్రీనివాస్‌రావుకు గని అధికారులు, తోటి ఉద్యోగులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యం

**రక్షణలో శ్రీరాంపూర్ ఏరియా అగ్రగామి 56 వార్షిక భద్రతా ఉత్సవాల్లో 19 బహుమతులతో నంబర్‌వన్**

**జీఎం మునిగంటి శ్రీనివాస్ శ్రీరాంపూర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**





**మంచిర్యాల, 15, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యం అని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ కొనియాడారు . సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఎస్అండ్‌పీసీ ఎస్కార్ట్‌తో జీఎం మునిగంటి శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు మునిగంటి ఉమారాణి జీఎం కార్యాలయానికి చేరుకోగా ఏరియా అధికారులు, సేవా సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సింగరేణి హైస్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్, బ్యాండ్ పార్టీ, ఎస్అండ్‌పీసీ సిబ్బంది కవాతుతో జెండా ఆవిష్కరణ ప్రాంగణానికి చేరుకున్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వందేమాతరం ఆలపించిన అనంతరం జీఎం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, అందరూ జాతీయ గీతం జనగణమన ఆలపించారు. అనంతరం ఎస్అండ్‌పీసీ సిబ్బంది జీఎంకు గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ప్రపంచంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, స్వాతంత్ర్యంగా జీవించాలనుకుంటారని, అలాంటి స్వాతంత్ర్యాన్ని సాధించుకుని 79 వసంతాలు పూర్తిచేసుకుని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి దేశంలోనే మరే ప్రభుత్వ రంగ సంస్థ కల్పించనన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఉపాధి కల్పన కేంద్రంగా కొనసాగుతోందన్నారు. ఈ ఏడాది కంపెనీ, ఏరియా స్థాయిలో నిర్దేశిత లక్ష్యాలను రక్షణతో సాధించేలా సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి సారథ్యంలో, డైరెక్టర్ల నిరంతర పర్యవేక్షణలో ముందుకు సాగుతున్నామని తెలిపారు. సింగరేణి కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా థర్మల్ పవర్, సోలార్, గ్యాసిఫికేషన్, గ్రీన్ ఎనర్జీతో పాటు ఇతర మైనింగ్ రంగాల వైపు కూడా అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా రక్షణ విషయంలో శ్రీరాంపూర్ ఏరియా సింగరేణిలోనే అగ్రగామిగా నిలుస్తోందన్నారు. 56 వార్షిక భద్రతా ఉత్సవాల్లో 19 బహుమతులతో శ్రీరాంపూర్ ఏరియా సింగరేణిలోనే నంబర్‌వన్‌గా నిలిచిందని తెలిపారు. ఫైవ్‌స్టార్ రేటింగ్‌లో ఆర్కే న్యూటెక్, ఆర్కే-6 గనులు ఫైవ్‌స్టార్ రేటింగ్ సాధించడంతో పాటు, 99 శాతం మార్కులతో ఆర్కే న్యూటెక్ గని దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిచి జాతీయ స్థాయిలో శ్రీరాంపూర్ ఏరియా సత్తాను చాటిందన్నారు. ఈ సందర్భంగా కంపెనీ స్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికై కొత్తగూడెంలో సీఎండీ చేతుల మీదుగా సత్కారం పొందిన సామాని సదానందంతో పాటు ఏరియా పరిధిలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగులను, ప్రతిభావంతులైన విద్యార్థులను జీఎం అభినందించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులు, ప్రతిభావంతులైన విద్యార్థులను జీఎం మునిగంటి శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు మునిగంటి ఉమారాణి చేతుల మీదుగా సత్కరించారు. అనంతరం సింగరేణి పాఠశాల విద్యార్థులు, సింగరేణి కళాకారుల బృందం సభ్యులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమా లు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి, స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కృష్ణ ప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీసైదా, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ లక్కాకుల మహేష్, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, అన్ని విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

**చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను గమనించాలి**

**సింగరేణి కార్మికుల ఐక్యతతోనే సంస్థ అభివృద్ధి**



**మంచిర్యాల, 15,ఆగస్టు (ప్రజాజ్యోతి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీరాంపూర్‌లోని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ కార్యాలయ ఆవరణలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ కస్తూరి చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, వారి స్ఫూర్తిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాడు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనని కొందరు నేడు దేశభక్తి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. తామే అసలైన దేశభక్తులన్నట్లుగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజలు ఈ విషయాలను గమనించాలని సూచించారు. కార్మికుల్లో కులమతాలకు అతీతంగా ఐక్యంగా, కలిసిమెలిసి పనిచేస్తూ ఉత్పత్తికి దోహదపడుతున్న తీరు పరమత సహనానికి నిదర్శనమన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో కార్మికులంతా ఐక్యంగా పనిచేసి మెరుగైన ఉత్పత్తి సాధించడంతో పాటు సింగరేణి సంస్థను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థలో ఇటీవల కొత్త నిబంధనలు తీసుకురావడం వల్ల కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని చంద్రశేఖర్ అన్నారు. కార్మికులకు కొత్తగా అమలు చేయనున్న నిబంధనలను ముందుగా వివరించకుండా కేవలం నోటీసు బోర్డుల్లో ప్రదర్శించడం వల్ల వారిలో భయాందోళనలు నెలకొంటున్నాయని పేర్కొన్నారు. కార్మికులకు నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించిన తర్వాతే వాటిని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు తోడే సుధాకర్, మిడివెల్లి శ్రీనివాస్, పేరుక సదానందం, నరెడ్ల వెంకటరెడ్డి తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో ఘనంగా శ్రీ శ్రీశ్రీ నల్లపోచమ్మ పంచమ వార్షికోత్సవం

### పోటెత్తిన భక్తులు మహా అన్నదానం

**ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఉత్తర వాహిని గౌతమి గోదావరి నది తీరా పశ్చిమ తీరమునగల రెంకోని వాగు గాంధీ నగర్ లో భక్తాదులచే నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ పంచమ వార్షికోత్సవం (ఏకాహ్నిక) శనివారం ఘనంగా జరిగింది వార్షికోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు బి క్కునూరు ఈశ్వరచార్యులు ఆధ్వర్యంలో పలువురు పండితులు పాల్గొని ఉదయం 6 గంటలకు అమ్మవారి పంచామృత అభిషేకంతో పాటు ఉదయం 8 గంటలకు విశ్వరూప దర్శనం గణపతి పూజ పుణ్యావచనం పంచ గవ్య ప్రాశనం రక్షాబంధనం త్యాగశాల ప్రవేశం అఖండ దీప స్థాపన వాస్తు నవగ్రహ యోగిని సర్వతోభద్ర మండలం స్థాపన కలశ స్థాపన అగ్నిప్రతిష్ఠ తో పాటు హోమ కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ దంపతులు గొర్రె తిరుమల గంగాధర్లు తో పాటు వివిధ దంపతులు యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు వేలాదిగా భక్తులు పోటెత్తి అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు మహా అన్నదానం ఒకేరోజు ఐదవ వార్షికోత్సవం సందర్భంగా నల్ల పోచమ్మ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో కమిటీ కి చెందిన బిసి రాజన్న కల్వకుంట్ల నారాయణ చింతపండు సత్తయ్య బాబన్న నరసయ్య ఆలయ చిట్టి నిర్వాహకులు దేవోళ్ళ రాజేశ్వర్ తో పాటు గాంధీ నగర్ యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొని భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేశారు



**పోచమ్మను దర్శించుకున్న జాన్సన్ నాయక్**

ఆలయ వార్షికోత్సవ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్, రెండో వార్డ్ కౌన్సిలర్ తాళ్లపల్లి రాజా గంగన్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ మాజీ మార్కెట్ చైర్మన్ సక్కరాం శ్రీనివాస్ పడాల ప్రభాకర్ నాతో పాటు పార్టీల కతి తంగా పలువురు నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు

## స్వాతంత్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు**



**మంచిర్యాల, 15,ఆగస్టు (ప్రజాజ్యోతి):** భారతదేశ స్వాతంత్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగో పాల్ రావు అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీ సుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం జాతీ య గీతం, తెలంగాణ గీతాలాపనలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి సందేశాన్ని అందించారు. స్వాతం త్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. జిల్లాలోని 892 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన రూ.100 కోట్ల 10 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కును మంచిర్యాల జిల్లా సమాఖ్య సభ్యులకు అందజేశారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. పథకంలో 18 మంది లబ్ధిదారులకు రూ.46 లక్షల 72 వేల 346 రూపాయల విలువైన చెక్కును అందజేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ అలరించాయి. దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటేలా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆసక్తిగా తిలకించారు. వేడుకలకు హాజరైన అధికారులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రజల కోసం గ్యాలరీ, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లను అధికారులు సమర్థవం తంగా నిర్వహించారు. వేడుకలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అవసర మైన ఏర్పాట్లు చేపట్టా రు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారు లు, ప్రజాప్రతిని ధులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గనులతో సింగరేణికి నూతన జవసత్వాలు

**పోటీ మార్కెట్‌లో సింగరేణి సత్తా చాటాలి**

**రాష్ట్ర విద్యుత్ అవసరాలకు బొగ్గు సరఫరానే తొలి ప్రాధాన్యం**

**సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి**

**ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**మంచిర్యాల, 15, ఆగస్టు (ప్రజాజ్యోతి):** కొత్త బొగ్గు గనుల సాధనతో సింగరేణి సంస్థకు నూతన జవసత్వాలు సమకూరుతున్నాయని, రానున్న రోజుల్లో మరిన్ని గనులను సాధించి రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తగినంత బొగ్గును అందించడంతో పాటు దేశ సేవకు సింగరేణి పునరంకితం కావాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి అన్నారు. పోటీ మార్కెట్‌లో సంస్థను నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు, ఖర్చుల నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సెంట్రల్ ఫంక్షన్‌లో సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన సింగరేణి ఉద్యోగులు, కార్మికులు, అధికారులు, విద్యార్థులను ఉద్దేశించి సందేశం ఇచ్చారు.సింగరేణి సంస్థ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న తాడిచర్ల-2 బ్లాకుకు మైనింగ్ లీజు లభించిందని సీఎండీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కృషితో లభించిన ఈ బ్లాక్ ద్వారా సుమారు 340 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసే అవకాశం ఉందని, తద్వారా దాదాపు 40 సంవత్సరాల పాటు అక్కడ మైనింగ్ కార్యకలాపాలు కొనసాగించే అవకాశం ఏర్పడిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ చొరవతో మణుగూరు ఏరియాకు ఉజ్వల భవిష్యత్తును అందించే పీకే ఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణి సంస్థ వేలంలో దక్కించుకుందని చెప్పారు. ఈ బ్లాక్ ద్వారా సుమారు 120 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలను వెలికితీసే అవకాశం లభించిందని, ఇది మణుగూరుతో పాటు కొత్తగూడెం రీజియన్ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. సింగరేణి అభివృద్ధికి నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ సంస్థ ఉన్నతికి, విస్తరణకు సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు సింగరేణి యాజమాన్యం తరపున సీఎండీ కృతజ్ఞతలు తెలిపారు. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా సింగరేణి సంస్థ క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశిస్తోందని ఆయన తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ ప్రాంతంలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్సు సాధించామని, త్వరలో అన్వేషణ పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఉన్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌ను వెలికితీసేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన సింగరేణి జియో సైన్స్ ల్యాబొరేటరీని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇటీవల ప్రారంభించారని, కీలక ఖనిజాల అన్వేషణకు ఈ ల్యాబొరేటరీ ఎంతో దోహదపడుతుందని వివరించారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రయోజనాలే అత్యంత ముఖ్యమని సీఎండీ స్పష్టం చేశారు. తెలంగాణలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అధిక మొత్తంలో బొగ్గును సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్‌లో ఉత్పత్తి అవుతున్న బొగ్గును



కూడా ఎస్టీపీపీకి తీసుకొచ్చామని, ఇది సింగరేణి చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా నిలిచిందన్నారు. సింగరేణి బొగ్గు గనుల్లో ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు అత్యాధునిక సాంకేతికతను అమలు చేస్తామని సీఎండీ తెలిపారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, సింగరేణి సంస్థ మనుగడ సాగించాలంటే రక్షణతో పనిచేస్తూనే ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు ఖర్చు నియంత్రణ చర్యలను చేపట్టాలని సూచించారు. అత్యాధునిక మైనింగ్ పద్ధతులను అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తిని సాధించవచ్చని ఆయన తెలిపారు. సింగరేణిలో భారీ యంత్రాలను, మానవ వనరులను పూర్తి పనిగంటలు వినియోగించినప్పుడే సంస్థకు మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. డైవర్సిఫికేషన్‌లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడంతో పాటు నూతన మైనింగ్ విధానాలను పాటించాలని సూచించారు. కార్మిక సంక్షేమానికి సింగరేణి సంస్థ కట్టుబడి ఉందని సీఎండీ తెలిపారు. వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామని, రామగుండం ఏరియా ఆసుపత్రిలో అత్యవసర గుండె జబ్బుల సేవల కోసం క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. సింగరేణిని మరింత పటిష్టమైన జాతీయ స్థాయి మైనింగ్ సంస్థగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సమష్టి తత్వంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు సెంట్రల్ ఫంక్షన్ ప్రాంగణానికి చేరుకున్న సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతికి సంస్థ డైరెక్టర్లు, కార్మిక సంఘాల నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్అండ్‌పీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన కవాతులో సీఎండీ గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్ అండ్ ఫైనాన్స్) గౌతమ్ పోట్రు, ఐఏఎస్, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, గుర్తింపు, ప్రాతినిధ్య, అధికార సంఘాల నాయకులు వి. సీతారామయ్య, త్యాగరాజన్, పెద్ది నర్సింహులు, వివిధ విభాగాల జీఎంలు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుంచి ఎంపికైన ఉత్తమ కార్మికులు, అధికారులను సీఎండీతో పాటు అతిథులు ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్న కాంగ్రెస్ శ్రేణులు

**మంచిర్యాల ఎమ్మెల్యే నివాసం వద్ద ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ**



**మంచిర్యాల, 15,ఆగస్టు (ప్రజాజ్యోతి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసం వద్ద జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖల ఆదేశాల మేరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహనీయులు చేసిన పోరాటం, త్యాగాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ సమైక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ బానేశ్, వైస్ చైర్మన్ జాలే రాయలింగు, మంచిర్యాల జిల్లా ఓబీసీ నాయకులు వొడ్డె రాజమౌళి, ఆత్మ కమిటీ చైర్మన్ సింగతి మురళి, మంచిర్యాల పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తితో దేశభక్తిని చాటాలి

**టిబిజికెఎస్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**




**మంచిర్యాల, 15,ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా నస్పూ ర్ కాలనీలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబి జికెఎస్ ) కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనం గా నిర్వహించారు. సంఘం కార్యాలయం ఆవరణలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటాలు, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు, బలిదానాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల ని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర జాయింట్ సెక్రెటరీ పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అన్వేష్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, నస్పూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అక్కురి సుబ్బయ్య, కార్యదర్శి మెరుగు పవన్, వంగ తిరుపతి, కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శులు సాదుల భాస్కర్, ఉత్తేజిరెడ్డి, ట్రెజరర్ జగదీష్, పిట్ సెక్రెటరీలు కురుమా వికాస్, తీగల వెంకటరెడ్డి, దుర్గం రవి, డివిజన్ నాయకులు గోవిందుల రమేష్, బిరుదు శ్రీనివాస్, తిరుపతిరావు, అన్వేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో ఆకట్టుకున్న సెల్ఫీ పాయింట్

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సెల్ఫీ పాయింట్**




**మంచిర్యాల, 15,ఆగస్టు (ప్రజాజ్యోతి):** శ్రీరాంపూర్ సింగరేణి ఏరియా జీఎం కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ఫీ పాయింట్ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో పాటు సింగరేణి విశిష్టతను చాటేలా జీఎం మునిగంటి శ్రీనివాస్ సూచనల మేరకు ఈ సెల్ఫీ పాయింట్‌ను ఆకట్టుకునే రీతిలో ఏర్పాటు చేశారు. సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటోలు దిగేందుకు ఉద్యోగులు, అధికారులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పోటీపడ్డారు. జీఎం మునిగంటి శ్రీనివాస్, ఆయన సతీమణి ఉమారాణి కలిసి సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటో దిగారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందు కు వచ్చిన ఉద్యోగులు, అధికారులు, విద్యార్థులతో పాటు ఉత్తమ ఉద్యోగులుగా సత్కారం పొందిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు సైతం సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటోలు తీసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు వచ్చిన చిన్నారులు కూడా సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటోలు దిగుతూ సందడి చేశారు. దేశభక్తి, సింగరేణి వైభవాన్ని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక సెల్ఫీ పాయింట్ వేడుకలకు వచ్చిన వారిని విశేషంగా ఆకట్టుకుంది

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం





**సమరయోధుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**ప్రజలు--పోలీసుల సమన్వయంతో ప్రశాంత సమాజ నిర్మాణం**

**సీపీ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల, 15, ఆగస్టు (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్., మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు, పోలీసు అధికారులు సిబ్బందికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, ప్రాణబలిదానాలు చిరస్మరణీయ మని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛాయుతమైన, ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం లభించిన రోజు ప్రతి భారతీయుడికి ఎంతో ముఖ్యమైనదని, భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన చారిత్రక ఘట్టమని సీపీ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం కూడా అనేక రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించిందన్నారు. అభివృద్ధితో పాటు సమాజంలో సామరస్యం, ప్రజల మధ్య ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణతో పాటు విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవడం పోలీసుల ప్రధాన బాధ్యతలని సీపీ తెలిపారు. విధుల స్వరూపం మారుతున్నప్పటికీ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యం మాత్రం మారదన్నారు. సేవాభావం, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు, రాష్ట్ర అభివృద్ధికి పోలీసు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీపీ కోరారు. పోలీసులతో సమన్వయంతో పనిచేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు, సమాజ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు--పోలీసులు సమన్వయంతో ముందుకు సాగితే మరింత సురక్షితమైన, ప్రశాంతమైన సమాజాన్ని నిర్మించగలమన్నారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి సీపీ ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు, ఏఓ శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, మల్లేశం, రమేష్, సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి, మనోజ్, సందీప్, సంధ్య, సీసీ సందీప్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, సీపీఓ, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యంతో అద్భుతాలు సాధిద్దాం





**వరసిద్ధి గణేష్ మండలి ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**మంచిర్యాల, 15,ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని సూర్యనగర్ రోడ్డు నంబర్-21 వద్ద వరసిద్ధి గణేష్ మండలి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదుంపురం వెంకటేశ్వర్ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. భారతదేశం సుదీర్ఘకాలం పరాయి పాలనలో అనేక ఇబ్బందులను ఎదుర్కొందని, స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం, త్యాగాల వల్ల మనకు స్వేచ్ఛ లభించిందని అన్నారు. స్వాతంత్ర్య ఫలాలను ప్రతి భారతీయుడు అందుకుంటూ దేశాభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. దేశం గర్వపడేలా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. "ఐకమత్యంగా ఉందాం.. అద్భుతాలు సాధిద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సామాజిక సేవకులు ఉడెం చంద్రయ్య, ఆయన సతీమణిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రేపటి తరానికి సురక్షితమైన, సుభిక్షమైన సమాజాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉడెం చంద్రయ్య, అల్లి శంకర్, తాళ్లపల్లి రామాగౌడ్, పడాల మల్లయ్యగౌడ్, ఇప్పలపల్లి రాజేశం, గంగుల లక్ష్మయ్య, శ్రీపెల్లి మొగిలి, సంగం నరసింహారావు, రూస సత్తయ్య, బుద్దార్తి రాజనర్సు, బద్రి భూమన్న, ఐటిపాముల శంకర్, చిలుముల మల్లయ్య, చిలగాని రాజకుమార్, పర్వతి చంద్రశేఖర్, బొమ్మారపు సుధాకర్‌రెడ్డి, గంధం శంకర్, వీర లక్ష్మయ్య, ఇజిగిరి మల్లయ్య, కుంబోజి ఆంజనేయులు తదితరులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# వర్షంలోనూ దేశభక్తిని చాటిన కలెక్టరేట్ ఏరియా హెల్త్ క్లబ్ వాకర్స్

**జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి నినాదాలు**



**మంచిర్యాల, 15,ఆగస్టు (ప్రజాజ్యోతి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఏరియా హెల్త్ క్లబ్ వాకర్స్ వినూత్నంగా దేశభక్తిని చాటుకున్నారు. ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం శనివారం ఉదయం 7 గంటలకు జాతీయ పతాకాలతో ప్రదర్శన నిర్వహిస్తూ, దేశభక్తి నినాదాలు చేయాలని నిర్ణయించుకున్నారు. అయితే కార్యక్రమం నిర్వహించే సమయానికి భారీగా వర్షం కురిసినప్పటికీ వాకర్స్‌లో కొంతమంది మాత్రమే హాజరయ్యారు. అయినప్పటికీ దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన వీర జవాన్లను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా "భారత్ మాతాకీ జై", "జై జవాన్.. జై కిసాన్", "ఆవాజ్ దో.. హమ్ ఏక్ హై" తదితర దేశభక్తి నినాదాలతో హెల్త్ క్లబ్ వాకర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశభక్తికి వాతావరణ పరిస్థితులు అడ్డంకి కావని చాటుతూ వారు నిర్వహించిన కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. విశ్రాంత ఆర్మీ, ఎన్‌సీసీ అధికారి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వాకర్స్ అసోసియేషన్ ముఖ్య బాధ్యులు కస్తూరి నాగేశ్వర్, చంద్రశేఖర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని గమనించిన పోలీసు అధికారి సురేష్ బాబు సైతం వాకర్స్‌తో కలిసి దేశభక్తి నినాదాలు చేస్తూ వారిని అభినందించారు. పోలీసు అధికారి వాకర్స్‌తో కలిసి నినాదాలు చేయడం కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. అదేవిధంగా కాలనీలోని చిన్నారులను సైతం దేశభక్తి వైపు ప్రోత్సహించేందుకు వారికి ఆర్మీ దుస్తులు ధరింపజేసి, జాతీయ జెండాలను అందజేశారు. చిన్నారుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆదర్శప్రాయంగా నిలిచింది. వర్షంలోనూ దేశభక్తిని చాటిన కలెక్టరేట్ ఏరియా హెల్త్ క్లబ్ వాకర్స్‌ను పలువురు అభినందించారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తితో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**



**మంచిర్యాల, 15,ఆగస్టు (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య స్ఫూర్తితో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పిలుపు నిచ్చారు .80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే మనం స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజలందరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి సాధిస్తోందన్నారు. అభివృద్ధితో పాటు పేదలు, రైతులు, యువత, మహిళలు, కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. భారతదేశాన్ని మరింత బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని వెంకటేశ్వర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కృష్ణమూర్తి, వెంకటేశ్వర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం అశోక్‌తో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**లక్షెట్టిపేట, ఆగస్టు 15(ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీలోని స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద దివ్యాంగులు 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రంగుల మువ్వన్నెల జెండా ను ఎగురవేసి తమ దేశ భక్తిని చాటుకున్నారు. పట్టణంలో దివ్యాంగుల ఆధ్వర్యంలో మొదటిసారి జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. దేశ ప్రజలందరూ మంచిగా ఉండాలని కోరుకుంటునట్లు తెలిపారు. అనంతరం పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సట్ట రాజ లింగు, మోతుకూరి శివ, ముల్కలా శ్రీనివాస్, బోరె శేఖర్, సాధిక్, కంకణాల రాకేష్, మామిడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

**దేశ ప్రగతిలో సింగరేణి పాత్ర గర్వకారణం**

**సింగరేణికి కొత్త బొగ్గు గనులతో మరింత భవిష్యత్ భరోసా**

**సింగరేణి ఎస్టిపిపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్ చిరంజీవి**



**మంచిర్యాల, 15, ఆగస్టు (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సింగరేణి ఎస్టిపిపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్ చిరంజీవి పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఎస్టిపిపిలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈడీ సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన స్వాతంత్ర్య సమరయోధులకు, దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు ఘన నివాళు లర్పించారు. 79 సంవత్సరాల ప్రగతి ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని 80వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రగతి పథంలో ముందుకు సాగడం గర్వించదగ్గ విషయమన్నారు. దేశ అభివృద్ధిలో సింగరేణి సంస్థతో పాటు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కూడా తన వంతు పాత్ర పోషించడం గర్వకారణమన్నారు. సింగరేణి సిఎండి డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఎఎస్ ఆధ్వర్యంలో సంస్థ ప్రగతి పథంలో ముందుకు సాగుతోందన్నారు. సిఎండి కృషి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల చొరవతో సింగరేణికి తాడిచర్ల ఓసీ–2 బొగ్గు గని, మణుగూరు డీప్ సైడ్ బ్లాక్ దక్కడం సంస్థ భవిష్యత్ మనుగడకు ఎంతో మేలు చేస్తుందన్నారు. అలాగే నైని బొగ్గు గని నుంచి తెలంగాణ రాష్ట్రానికి తొలిసారిగా, అందులోనూ ఎస్టిపిపికి బొగ్గు రైల్వే రేకు రావడం సంతోషకరమైన విషయమ న్నారు. సుమారు 30 సంవత్సరాల గని జీవితకాలం కలిగిన ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. సింగరేణి దినదినాభివృద్ధి చెందుతూ రాష్ట్ర, దేశ అభివృద్ధికి మరింతగా తోడ్పడుతోందన్నారు. సంస్థ ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం, వారి కుటుంబాల విద్యా అవసరాలను తీర్చేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. సుమారు 130 సంవత్సరాలుగా అందరి సహకారంతో సింగరేణి సంస్థ ముందుకు సాగుతోందన్నారు. కంపెనీ సీఎస్ఆర్ నిధులతో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగు తాయని తెలిపారు. సింగరేణి ఉద్యోగులుగా సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తద్వారా రాష్ట్ర, దేశ ప్రగతికి తమ వంతు సహకారం అందించాలని ఈడీ చిరంజీవి కోరారు. ఉద్యోగులు, కార్మికు లందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు సత్కారం జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన సీనియర్ అసిస్టెంట్ లక్కోజు బాలసుబ్రహ్మణ్యం, వార్డ్ అసిస్టెంట్ అద్దూరి కిరణ్ కుమార్‌లను పూలమొక్క, శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రం, మెమెంటో అందజేశారు. అలాగే ఉత్తమ సింగరేణియన్‌గా ఎంపికైన సీనియర్ అసిస్టెంట్ మెరుగు రాజ్ కుమార్‌ను కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగిన సెంట్రల్ ఫంక్షన్‌లో సిఎండి, డైరెక్టర్లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీఎం (పీపీఎస్) కే. సూర్య నారాయణ రాజు, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ చంచల్ సర్కార్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సిహెచ్ సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ పి. అప్పారావు, ఏజీఎం (ఫైనాన్స్) బి. శ్రీధర్, పర్సనల్ విభాగాధిపతి ఎస్వీ రాజేశ్వర్‌రావు, ఇతర అధికారులు, ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

# అంకుసాపూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి: సర్పంచ్**

**ఆసిఫాబాద్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి**ఆసిఫాబాద్ మండలం లోని అంకుసాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ టేకం గంగారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ టేకం గంగారం మాట్లాడుతూ.. ఆగస్టు 15 దేశ ప్రజలందరికీ గర్వకారణమైన రోజని అన్నారు. 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. దేశభక్తి, ఐక్యత, సమానత్వం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జాడి కవిత,



ఉప సర్పంచ్ దుర్గం లక్ష్మి, వార్డు సభ్యులు విమల, నైతం సోంబాయి, సోము, బానోత్ నరేష్, సంపత్, బండి మల్లేష్, కనక మోతీరామ్, గ్రామ పెద్దలు రేగుంట కేశవ్, దుర్గం రాజేశ్వర్, బండి రవి, కవల్కర్ వినేష్, మర్రి వెంకటి పాల్గొన్నారు. అలాగే పంచాయతీ సిబ్బంది దుర్గం మహేశ్వర్ (కారోబార్), తిరుపతి, పురుషోత్తం, గణపతి, ఇద్రు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారాలు

**విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**
**మైక్రోఫైనాన్స్ అధినేత పులి కిషోర్ కుమార్**

**మంచిర్యాల, 15,ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన బొల్లం నిఖిల్కు పులి ప్రభాకర్ రావు స్మారకార్థం ఆయన కుమారుడు పులి కిషోర్ కుమార్ రూ.10,116 నగదు పురస్కారాన్ని అందజేశారు. ద్వితీయ స్థానంలో మార్కులు సాధించిన అక్కల మానసకు మద్దెల మధు రూ.5,116 నగదు పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా మైక్రోఫైనాన్స్ అధినేత పులి కిషోర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్న



త శిఖరాలను అధిరోహించాలని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణిరాజ్, గురుకృప స్పోర్ట్స్ అధ్యక్షులు కేవీఎం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి కారంగుల రాములు, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఉద్యోగి ఉప్పు రాజు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దివాకర్ రావుకు కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు

**అభివృద్ధి పనులను గుర్తు చేసుకుంటూ ఘనంగా వేడుకలు**
**450 పడకల ఆసుపత్రి, అండర్ బ్రిడ్జి, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద కేక్ కట్**

**మంచిర్యాల, 15,ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ టీం సభ్యులు మంచిర్యాలలోని దివాకర్ రావు నివాసానికి చేరుకుని ఆయనకు గ్రీటింగ్స్ అందజేశారు. దివాకర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకుంటూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో దివాకర్ రావు కృషితో నిర్మించిన 450 పడకల జనరల్ ఆసుపత్రి ముందు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నాయకులు అన్నారు. అదేవిధంగా మంచిర్యాల 2 టౌన్‌లో దివాకర్ రావు హయాంలో నిర్మించిన అండర్ బ్రిడ్జి ముందు కూడా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, ప్రజల రాకపోకలకు అండర్ బ్రిడ్జి ఎంతో ఉపయోగపడుతోందని



నాయకులు తెలిపారు. లక్షెట్టిపేట పట్టణంలో దివాకర్ రావు కట్టించిన 30 పడకల ఆసుపత్రి ముందు పట్టణ, మండల బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అలాగే హాజీపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద కేక్ కట్ చేసి దివాకర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంచిర్యాల, లక్షెట్టిపేట, హాజీపూర్ ప్రాంతాల్లో దివాకర్ రావు హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల వద్ద జన్మదిన వేడుకలు నిర్వహించడం ద్వారా ఆయన ప్రజలకు చేసిన సేవలను బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా దివాకర్ రావు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని, భవిష్యత్తులోనూ ప్రజలకు మరింత సేవలందించాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.

## కోమిటిచెను గ్రామపంచాయతీలో 80 వ స్వతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరిగింది ..




**కాసిపెట, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)**మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం కోమిటిచెను గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సర్పంచ్, ఉప సర్పంచ్ అధ్వర్యంలో గణంగా జరుపుకోవడం జరిగింది ..సర్పంచ్, జాడి.మాణిక్య ,ఉప సర్పంచ్ కొడప అనంతరావు మాట్లాడుతు దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను గుర్తుకు తెచ్చుకోవాలని వారి బాటల్లో నడవాలని అన్నారు .. మహనీయుల ఆశాయాలు రాబోయే తరం పిల్లకు తెలుపాలని అన్నారు.... ఈ కార్యక్రమం లో సర్పంచ్, ఉప సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి,ఉదయ్ కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ గుమ్మడి శంకర్,వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయుడు, ఆశ కార్యకర్త లు ,గ్రామ మహిళలు , తదితరుల్లు పాల్గొన్నారు...

## మండల కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**దిలావర్ పూర్ , ఆగస్టు 15,( ప్రజాజ్యోతి ).**దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని సమీకృత కార్యాలయాల ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అరుణారాణి, తహసీల్దార్ కార్యాలయంలో అజీజ్ హమ్మద్ ఖాన్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. చైతన్య సమాఖ్య కార్యాలయంలో అడ్డిగ బోస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రవీందర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన పోరాటం, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఇజ్రాయిల్ లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన తెలంగాణ రాష్ట్ర నిర్మల్ జిల్లా వాసులు



**ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి )**ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి ) 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఇజ్రాయిల్ లో ఉంటున్న ఇండియన్స్ భారత దేశ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి ఆనందోత్సవాన్ని జరుపుకున్నారు తెలంగాణ రాష్ట్రం నిర్మల్ జిల్లా, ఖానాపూర్ మండలం, సూర్జపూర్ గ్రామానికి చెందిన మోర్తాట్టి అశోక్, మామడ రాజేందర్ బృందం త్రివర్ణ పతాకంతో దేశభక్తిని చాటుకున్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి టామ్కామ్ ఓవర్సీస్ మ్యాన్పవర్ పవర్ లిమిటెడ్, ఇంటర్వ్యూ ద్వార ఇజ్రాయిల్ కి వెళ్లడం జరిగిందని ప్రకటనలో తెలిపారు ఇండిపెండెన్స్ డే సందర్భంగా తెలంగాణ స్వరాష్ట్ర ప్రజలతో పాటు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల వాసులకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

## నకిలీ నంబర్ ప్లేట్‌తో బైక్ నడుపుతున్న వ్యక్తి అరెస్ట్

**--బైక్ సీజ్.. నిందితుడికి రిమాండ్**




**నేరడిగొండ, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**నకిలీ నంబర్ ప్లేట్‌తో ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న ఓ వ్యక్తిని నేరడిగొండ పోలీసులు అరెస్ట్ చేసి, బైక్‌ను సీజ్ చేశారు. ఇచ్చోడ సీఐ సిహెచ్. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం సాయంత్రం 5:30 గంటల సమయంలో బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ క్రమంలో బోథ్ వైపు నుంచి ఇచ్చోడ వైపు వస్తున్న హీరో స్ప్లెండర్ ప్లస్ (ఏపీ 25 ఎల్ 9651) ద్విచక్ర వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీ చేశారు. వాహనదారుడు సరైన పత్రాలు చూపించకపోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు ఇంజిన్, ఛాసిస్ నంబర్ల ఆధారంగా వాహనాన్ని పరిశీలించగా నంబర్ ప్లేట్ నకిలీదిగా గుర్తించారు.విచారణలో నిందితుడిని ఇచ్చోడలోని ఇస్లాంపుర కాలనీకి చెందిన షేక్ నజీర్ (35) గా గుర్తించారు. నేరడిగొండకు చెందిన కలీమ్ వద్ద రూ.10 వేలతో బైక్‌ను కొనుగోలు చేసినట్లు, వాహనం అసలు వివరాలను దాచిపెట్టి నకిలీ నంబర్ ప్లేట్‌తో నడుపుతున్నట్లు నిందితుడు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సీఐ తెలిపారు.ఈ ఘటనపై నేరడిగొండ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 243/2026, యూ/ఎస్ 318(4), 338 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రమేష్ వెల్లడించారు.

## నేరడిగొండ మండల నూతన పాత్రికేయ సంఘం ఎన్నిక



**నేరడిగొండ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలో శనివారం మండల నూతన పాత్రికేయ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా ఆకుల అశోక్, అధ్యక్షులుగా గాజుల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా స్వామి గౌడ్, కార్యదర్శిగా రాథోడ్ సందీప్, ప్రధాన కార్యదర్శిగా అజార్, ప్రచార కార్యదర్శిగా పోతన్న, కోశాధికారిగా వొర్స రాజు యాదవ్ ఎన్నికయ్యారు. అలాగే గౌరవ సలహాదారులుగా శోభన్ రెడ్డి, ప్రమోద్, పసియోద్దీన్, సృజన్ రెడ్డి, నారాయణ, రవి, నవీన్, సతీష్, సాయి, రామారావులను నియమించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. మండలంలో పాత్రికేయ సంఘం బలోపేతానికి, పాత్రికేయుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## వాంకిడిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ**

**స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి**



**ఆసిఫాబాద్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు చీదర్ల నరేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మన్ కీ బాత్ రాష్ట్ర కన్వీనర్ ఎలగతి సుచిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మండల అధ్యక్షుడు చీదర్ల నరేశ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం, సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రామగిరి విశాల్, ఉపాధ్యక్షుడు సాగర్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మండోకర్ వికాస్, సోషల్ మీడియా కన్వీనర్ పైసెట్టి వేణు, బూత్ అధ్యక్షుడు జనార్ధన్, సీనియర్ నాయకులు శ్రావణ్, నరేందర్, యువ నాయకులు దుర్గం ప్రశాంత్, అక్షయ్, గణేష్, సాయి నాగ శ్రీకాంత్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

## శ్రావణమాసం తొలి శనివారం ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం

**భక్తి పారవశ్యంలో పాల్గొన్న మహిళా భక్తులు..**

**అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించిన గాదె సత్యం దంపతులు**



**మంచిర్యాల, 15, ఆగస్టు (ప్రజాజ్యోతి):** శ్రావణమాసం ప్రారంభమైన తొలి శనివారం సందర్భంగా మంచిర్యాల పట్టణ కేంద్రంలోని మాజీ కౌన్సిలర్, మంచిర్యాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గాదె సత్యం నివాసంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో శనివారం ఘనంగా నిర్వహించారు. గాదె సత్యం--జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి పారవశ్యంలో పాల్గొన్నారు. భక్తులతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, రాజకీయాలకు అతీతంగా పలువురు భక్తులు పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామిని భక్తిశ్రద్ధలతో కీర్తించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే తనయుడు నడిపెల్లి విజిత్ రావు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్రాహ్మణోత్తములు, పండితుల ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం భక్తిపూర్వకంగా కన్నుల పండువగా జరిగింది. పండితులు భక్తులతో కలిసి హనుమాన్ చాలీసాను 21 సార్లు పారాయణం చేయించారు. ఈ సందర్భంగా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పారాయణంలో పాల్గొని శ్రీ వీరాంజనేయ స్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించారు. "జై హనుమాన్.. జై వీరాంజనేయ" అంటూ భక్తులు చేసిన నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది. భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలోని భక్త వీరాంజనేయ స్వామి ఆలయ ప్రధాన పూజారి వెంకట రమణ శర్మ మాట్లాడుతూ ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం సాయంత్రం 7 గంటల నుంచి అరగంట పాటు హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమ దాత గాదె సత్యం మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పారాయణం ఏర్పాటు చేయడం ద్వారా అందరూ బాగుండాలని, ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని, ప్రతి కుటుంబంపై భక్త వీరాంజనేయ స్వామి దీవెనలు ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. భక్తి కార్యక్రమంలో అందరూ పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇదే సందర్భంగా గాదె జ్యోతి పుట్టినరోజును పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆధ్యాత్మిక కార్యక్రమంతో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం పట్ల కుటుంబ సభ్యులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని గురుస్వాములు వెంకటరమణ, రాజగోపాల్, సందీప్, వేణు, సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హిందూ ఉత్సవ సమితి సభ్యులు కర్ణకంటి రవీందర్, మల్కా సుమన్, రాజేష్ శర్మ, అమిత్, నర్సయ్య తదితరులు పాల్గొని హిందూ ధర్మం, ఆధ్యాత్మికత, సంప్రదాయాల ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదం అందజేశారు.అన్నదానం కూడా చేశారు.

## ఉత్తమ ఎఫ్ ఆర్ వోగా పత్రం పొందిన కిరణ్ కుమార్



ఖానాపూర్ ఆగస్టు 15( ప్రజా జ్యోతి ) నిర్మల్ జిల్లా ఖానాపూర్ అటవీ శాఖలో ఎఫ్ఆర్ఓ గా పనిచేస్తున్న కిరణ్ కుమార్ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో పాటు ప్రభుత్వ చీఫ్ వి ప్ వేముల వీరేశం చేతుల మీదుగా శనివారం పొందారు ప్రశంస పత్రం పొందడం పట్ల ఖానాపూర్ పరిధిలోని అటవీశాఖ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు

## ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం



దిలావర్ పూర్ , ఆగస్టు 15,( ప్రజాజ్యోతి ). దిలావర్పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో అరుణాని శనివారం తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి పథకాల గురించి కూడా ఎలాంటి సమస్య ఉన్నా ఎంపీడీవో కార్యాలయంలో ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని మీ యొక్క సమస్యను పరిష్కరించు కోవచ్చని తెలిపారు. గతంలో తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి ఇకపై ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించినట్లు తెలిపారు.

## శోభాయ మానంగా గోమాతకు హారతి



బాసర ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) నిర్మల్ జిల్లా బాసర శ్రీ వేద భారతి పీఠంలో ప్రతి శనివారం నిర్వహించే గోహారతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా రుద్ర హోమం రుద్రాభిషేకలు నిర్వహించి గోహారతి కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. భారతదేశానికి వ్యవసాయం వెన్నుముక ఆ వ్యవసాయానికి గోవులు ఆధారం ఆ గోవులను పూజించుకోవడం ప్రతి ఒక్కరికి కర్తవ్యం అని స్వామీజీ తెలియజేశారు వచ్చిన భక్తులందరికీ అన్నదానం నిర్వహిస్తున్నారు

## పోరాటాల యోధుడు.. పేదల పక్షాన మహేష్

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

సామాన్యుల గొంతుకగా సీపీఐ నేత మహేష్



ఆసిఫాబాద్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తుతూ పేదలు, సామాన్యుల పక్షాన నిలుస్తున్న వాంకిడి మండల సీపీఐ కార్యదర్శి కొదురుపాక మహేష్ పోరాట యోధుడిగా గుర్తింపు పొందుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, అవసరమైన సందర్భాల్లో ఆందోళనలు, నిరసనలు చేపడుతూ పరిష్కారం కోసం పోరాడుతున్నారు. రోడ్లు, రవాణా, విద్య, మౌలిక వసతులు, రైతుల సమస్యలు తదితర ప్రజా అంశాలపై మహేష్ ప్రశ్నిస్తున్నారు. సమస్య ఏదైనా.. బాధ ఎవరిదైనా.. పరిష్కారం లభించే వరకు ప్రజల తరఫున నిలబడాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. పేదవాడి కన్నీటికి విలువ రావాలని, సామాన్యుడి సమస్యకు పరిష్కారం లభించాలనే లక్ష్యంతో ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. అధికారుల వద్ద సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కారం కోసం నిరంతరం ప్రయత్నిస్తున్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పోరాడటమే తన లక్ష్యమని మహేష్ పేర్కొంటున్నారు. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మహేష్‌ను పలువురు పేదల పక్షపాతిగా, సామాన్యుల గొంతుకగా అభివర్ణిస్తున్నారు.

## రేషన్ కార్డు పై ప్రధాని మోడీ ఫోటో ఉంచాల్సిందే

లేనిపక్షంలో పోరాటం చేస్తాం

ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డుల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో వేయకపోవడం సరి కాదని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ అన్నారు. శనివారం బైంసా ఎంపిడిఓ కార్యాలయంలో 120 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రేషన్ కార్డు లబ్దిదారుల్లో ప్రతి ఒక్కరికి నెలకు 5 కిలోల బియ్యం పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వమేనన్నారు. కేవలం ఒక కిలో బియ్యం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి మంత్రుల ఫోటో ఉంచి, ప్రధాని ఫోటో ఉంచకపోవడం ఏంటి అన్నారు. రేషన్ బియ్యం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమేనని ఈ విషయం అందరికీ తెలుసని, ప్రధాని మోడీ ఫోటో వేయని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామన్నారు. దశలవారీగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి లో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు మంజూరు కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, మొదటి దశలో నియోజకవర్గంలో 3500 మందికి ఇందిరమ్మ కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్ లు నాయకులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెర్మనీ



జన్నారం,ఆగస్ట్15(ప్రజాజ్యోతి)జన్నారం మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం రోజున ఇన్వెస్టిచర్ సెర్మనీ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ కస్తూరి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన భావన, క్రమశిక్షణ మరియు సేవా దృక్పథాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జన్నారం ఎస్సై ఉదయ్ కుమార్,స్థానిక సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ లు హాజరై విద్యార్థి నాయకులకు లిబ్యాడ్జెస్ మరియు సాషెస్ అందజేసి, వారి బాధ్యతలను అధికారికంగా అప్పగించారు ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, క్రమశిక్షణతో పాటు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. చదువుతో పాటు మంచి విలువలు, సేవా భావం మరియు దేశభక్తిని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ బాధ్యతలను స్వీకరించడం అభినందనీయమని, భవిష్యత్తులో సమాజానికి మంచి నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డా. కస్తూరి సతీష్ కుమార్,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. నూతన విద్యార్థి నాయకులకు అభినందనలు తెలియజేస్తూ, వారు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ముడు ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష ప్యాడ్లు, పశీడ్లు, పశీపినీ చేసిన అజ్మీరా తిరుపతి నాయక్..



మందమర్రి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మందమర్రి మండలంలో గల పులిమడుగు గ్రామం,బొక్కల గుట్ట గ్రామం, కోటేశ్వరరావు పల్లె అనే మూడు గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో పెద విద్యాలకు పులిమడుగు గ్రామస్తుడు అజ్మీరా తిరుపతి నాయక్ పిల్లల భవిష్యతును దృష్టిలో పెట్టుకోని దాదాపు 150 ప్యాడ్లు అందజేసారు.. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతు ప్రభుత్వ పాటశాలలో చదువుతున్న విద్యార్థులు అందరు కుడా పెధా వల్లే ఉంటారు. కాబట్టి వారికి మంచి చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఈ యొక్క కార్యక్ర మం చెయ్యడం జరిగింది అని అన్నరు..అనంతరం విద్యార్థులకు పశీడ్లు పశీపినీ చేసారు,సర్పంచ్ పులిమడుగు సన్మానం చెసారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ,గ్రామ పెద్దలు, సర్పంచ్, యువకులు, పాల్గోని జాతీయ జెండాను అవిష్కారించి స్వతంత్ర సమర యోధులను స్మరించుకున్నారు.. యువత సన్మార్గంలో నడవాలని కోరారు ...ఈ కార్యక్రమంలో యువత అజ్మీరా. చంద్రశేఖర్, రాజేష్, ప్రకాష్,శివమణి, తధితరులు పాల్గొన్నారు...

## శ్రీకాంతాచారి జయంతిని అధికారికంగా నిర్వహించాలి



బాసర ఆగస్టు 15 (ప్రజ జ్యోతి) తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు శ్రీకాంతా చారి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ డిమాండ్ చేశారు. శనివారం బైంసాలో శ్రీకాంత్ చారి జయంతిని జరుపుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. అదేవిధంగా త్వరలో బైంసాలో విగ్రహ ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. విగ్రహం ఏర్పాటు చేస్తామని పలుమార్లు అనుమతి అడిగినప్పటికీ జిల్లా ఎస్పీ కలెక్టర్, అనుమతికి నిరాకరించాలని ఇది సరికాదన్నారు. అమరవీరుల విగ్రహాల ఏర్పాటు చేసుకుందామంటే అంక్ష లు విధించడం ఏంటి అన్నారు. నిర్మల్ లో కాంగ్రెస్ నాయకుల విగ్రహాల ఏర్పాటుకు అనుమతిస్తూ బైంసాలో ఇలా చేయడం సరి కాదన్నారు. అనుమతి లేకున్నా శ్రీకాంతాచారి విగ్రహం ఏర్పాటుచేసి తీరతామన్నారు.

## రేషన్ కార్డు పై ప్రధాని మోడీ ఫోటో ఉంచాల్సిందే

**లేనిపక్షంలో పోరాటం చేస్తాం**

**ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



బాసర ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డుల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో వేయకపోవడం సరి కాదని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ అన్నారు. శనివారం బైంసా ఎంపిడిఓ కార్యాలయంలో 120 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రేషన్ కార్డు లబ్దిదారుల్లో ప్రతి ఒక్కరికి నెలకు 5 కిలోల బియ్యం పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వమేనన్నారు. కేవలం ఒక కిలో బియ్యం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి మంత్రుల ఫోటో ఉంచి, ప్రధాని ఫోటో ఉంచకపోవడం ఏంటి అన్నారు. రేషన్ బియ్యం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమేనని ఈ విషయం అందరికీ తెలుసని, ప్రధాని మోడీ ఫోటో వేయని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామన్నారు. దశలవారీగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి లో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు మంజూరు కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, మొదటి దశలో నియోజకవర్గంలో 3500 మందికి ఇందిరమ్మ కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్ లు నాయకులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నాము

**కార్మికుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం మంచిర్యాల కార్పోరేషన్ మేయర్ ధర్ని మధుకర్**

**మంచిర్యాల నగర పాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు**

**మంచిర్యాల, 15, ఆగస్టు (ప్రజాజ్యోతి):** కార్మికుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని మంచిర్యాల కార్పోరేషన్ మేయర్ ధర్ని మధుకర్ హామీ ఇచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మంచిర్యాల నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన పోరాటం, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మేయర్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని, వారి సేవలను ఎప్పటికీ మరువరాదని అన్నారు. అనంతరం మంచిర్యాల నగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వర్షాకాలంలో విధులు నిర్వహించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి ఆరోగ్యం మరియు భద్రతను దృష్టిలో ఉంచుకుని రెయిన్ కోట్లు అందజేశారు. నగర పరిశుభ్రత కోసం ప్రతిరోజూ ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని మేయర్ ధర్ని మధుకర్ అన్నారు. వర్షాలు కురుస్తున్న సమయంలోనూ పారిశుద్ధ్య పనులకు ఆటంకం కలగకుండా కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, వారి ఆరోగ్యం, భద్రతకు నగర పాలక సంస్థ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని మేయర్ కోరారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ



వేయకుండా నగర పాలక సంస్థకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, అసిస్టెంట్ కమిషనర్ రాజు, కార్యాలయ సిబ్బంది, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీ బాసరలో వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**బాసర ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపులైటీ బాసర ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, దేశభక్తి ఉప్పొంగే వాతా వరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం 8:00 గంటలకు విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అతిథుల కలయికతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫె సర్ ఎ.గోవర్ధన్ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉదయం 8:20 గంటలకు గౌరవ వైస్ ఛాన్సలర్, ఓ.ఎస్.డి, ఇతర ప్రముఖులు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం 'వందేమాతరం' గీతాలాపన తర్వాత ఉదయం 8:30 గంటలకు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతం 'జనగణమన', రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' ఆలాపనల అనంతరం బి23 బ్యాచ్ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థి నెనావత్ తుకారాం స్వరపరిచిన ఆర్జీ యూకేటీ ప్రార్థనా గీతాన్ని" వేదికపై అధికారికంగా ప్రారంభించారు. ఆ తర్వాత ఎన్.సి.సి విద్యార్థులు నిర్వహించిన గంభీరమైన 'మార్చ్ పాస్ట్' పరేడ్ ప్రాంగణంలో అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఓ.ఎస్.డి. ప్రొఫెసర్ ఈ. మురళీదర్శన్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరుల పోరాటాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం తరగతి గది విద్యకే పరిమితం కాకుండా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వినూత్న పరిశోధనలు చేస్తూ, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్యఅతిథి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ గారు ప్రసంగిస్తూ ఆర్జీయూకేటీ సంస్థను దేశానికే తలమానికంగా తీర్చిదిద్దడమే తమ ప్రథమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. గ్రామీణ ప్రాంత ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నతికి వర్సిటీ నిరంతరం కృషి చేస్తోందని, విద్యార్థులు బాగా చదువుకుని దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. సమర్థవంతమైన జాతి నిర్మాణంలో అధ్యాపకుల పాత్ర ప్రశంసనీయమని, విశ్వవిద్యాలయ అభివృద్ధికి అంకితభావం తో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అధికారుల ప్రసంగాల అనంతరం ఎన్.ఎస్.ఎస్ బృందం విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ఆలోజింపజేసేలా సాగింది. వేడుకల్లో భాగంగా విశ్వవిద్యాలయంలో అంకితభావంతో పనిచేసిన ఉత్తమ సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులను ప్రకటించారు. ట్రిపులైటీ ప్రారంభం నుంచి పనిచేస్తున్న హౌస్ కీపింగ్ వర్కర్ ఆర్. నాగమణిని మెమెంటో, నగదు రివార్డుతో సత్కరించారు. మార్చ్ పాస్ట్‌లో పాల్గొన్న ఎన్.సి.సి. విద్యార్థుల విన్యాసాలను ప్రశంసించారు. క్రీడా విభాగం ఇన్చార్జ్ వందన సమర్పణతో ఈ వేడుకలు విజయవంతంగా ముగి శాయి. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి. యం. వెంకట రామయ్య, అసోసియేట్ డీన్లు డా. జి. నాగరాజు, డా. కే. మహేశ్, డా. ఎస్. విట్టల్, డా. జి. దేవరాజు, విభాగాల అధిపతులు, అధ్యాపకులు, స్పోర్ట్స్ ఫ్యాకల్టీ ఇన్చార్జ్ ఎం. రామకృష్ణ, పి.డి. శ్యాంబాబు, రవి కిరణ్, స్వప్న, వసంత, నాగేశ్, వివిధ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన డిజిటల్ రేషన్ కార్డులతో ప్రజలకు అన్ని విధాలుగా మేలు

ప్రభుత్వ విప్ వేముల వీరేశం.

**సోన్, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**సోన్ మండలం కడ్తాల్ సమీపంలోని సాగర్ కన్వెన్షన్‌లో శనివారం సాయంత్రం నూతన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందాలనే ఉన్నతమైన లక్ష్యంతో ఈ కొత్త డిజిటల్ రేషన్ కార్డుల రూపకల్పన జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 49 వేల 313 నూతన డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. పారదర్శకమైన పాలన అందిస్తూ, రేషన్ కార్డును కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా, ప్రభుత్వ పథకాలన్నింటికీ ఒక నమ్మకమైన గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించి ప్రతీ ఇంట్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, సంక్షేమ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేస్తోందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను ప్రభుత్వం అత్యంత సులభతరం చేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషన్ బియ్యాన్ని బయట అమ్ముకోకూడదని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. రేషన్ బియ్యం ప్రజలందరికీ చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, ప్రజలకు అందించే రేషన్ బియ్యంలో కేంద్ర ప్రభుత్వం సహకారం ఉందని గుర్తు చేశారు. రేషన్ కార్డులు ఎన్నో ప్రభుత్వ పథకాలకు ప్రామాణికమని చెప్పారు. నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు.అనంతరం జిల్లాకు చెందిన పలువురు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, సర్పంచ్ గుర్రం రాము, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ గ్రామాన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ



**నేరడిగొండ, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నూతన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచ్ ఏలేటి నీలిమ, రవీందర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. వడూర గ్రామంలో సర్పంచ్ ఆడేపు శ్రీకాంత్, చంద్రశేఖర్, జీపీఓ అనూష, నాయకులు రాములు, శంకర్, దశరథ్ తదితరుల చేతుల మీదుగా కార్డులను అందజేశారు. అదేవిధంగా వాగ్ధారి తర్నం, కుమారి గ్రామాల్లోనూ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి. వాగ్దారి గ్రామంలో సర్పంచ్ జాదవ్ విజయ్ కుమార్, తర్నం గ్రామంలో సర్పంచ్ అల్లూరి నీరజ, కుమారి గ్రామంలో సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లక్ష్మణ్, ఉప సర్పంచ్ ఆడేపు, మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ పరిపాలనా అధికారి ఆడేపు రాజారామ్, రేషన్ డీలర్లు ఆకుల లచ్చన్న, చౌహాన్ గోపి, అల్లూరి సుజాత తదితరులు పాల్గొన్నారు. కొత్త డిజిటల్ రేషన్ కార్డులు అందుకోవడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

# దేశభక్తి ప్రతి భారతీయుడి బాధ్యత

**దేశ ప్రగతిలో బ్రాహ్మణుల పాత్ర కీలకం**

**జాతీయ జెండాను ఎగురవేసిన బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు సిర్గ కాంత రావు,అధ్యక్షులు గుణవంత్‌రావు జ్యోషి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 ,( ప్రజాజ్యోతి ).**స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో శనివారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గుణవంత్ రావు జ్యోషి జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గౌరవాన్ని చాటారు. ఈ సందర్భంగా పలువురు బ్రాహ్మణోత్తములు, సంఘం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం సంఘ అధ్యక్షులు ఓరుగంటి గుణవంత్ రావు జ్యోషి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమని గుర్తు చేశారు. దేశం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే బ్రాహ్మణ యువజన సంఘ సభ్యుడు మరియు వైదిక యజ్ఞ అనుష్టాన సంరక్షణ సమితి ( వివైఎవస్ఎస్ ) స్థాపకులు వేదపండితులు గాడిచర్ల గౌతమ్ శాస్త్రి మాట్లాడుతు దేశభక్తి అంటే కేవలం జాతీయ పండుగల రోజున జెండా ఎగురవేయడం మాత్రమే కాదని, నిత్యజీవితంలో దేశం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించడమే నిజమైన దేశభక్తి అని సూచించారు. దేశ చట్టాలను గౌరవించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించడం, అవసరమైన వారికి సహాయం చేయడం కూడా దేశసేవలో భాగమని పేర్కొన్నారు.ముఖ్యంగా ఈనాడు దేశ భవిష్యత్తు యువకుల చేతిలోనే ఉందని ,యువత దేశ భవిష్యత్తుకు దిక్సూచి వంటిదని, వారికి విద్యతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, సంస్కృతి పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలకంటే దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చినప్పుడే సమాజం, దేశం మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించేందుకు బ్రాహ్మణ యువజన సమాజం దానికి తోడుగా వైదిక నిర్వహణ లో వివైఎవస్ఎస్ (వైదిక యజ్ఞఅనుష్టాన సంరక్షణ సమితి ) అనే విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలుపుతూ ఆయన దేశక్షేమం ,అభివృద్ధి కోసం అందరిచేత విశిష్ట సంకల్పంతో కార్యక్రమము ప్రారంభం చేశామని చెప్పారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఆకుల రామకృష్ణ బ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయ కుమార్. కోశాధికారి సిర్గ కిషోర్ ,సాదు సురేందర్ ,పురుషోత్తం రావు , వివైఎవస్ఎస్ సభ్యులు రవిచంద్ర శాస్త్రి , హిమాకర్ శర్మ, ప్రశాంత్ శర్మ, ప్రహ్లాద శర్మ,చైతన్య కుమార్ తదితర బ్రాహ్మణోత్తములు, బ్రాహ్మణ యువజన సంఘ సభ్యులు, పాల్గొన్నారు.మహిళా నారీ శక్తిని ప్రతిబింబించే విధంగా ఈ కార్యక్రమంలో మహిళలు దోముదాలా హరిత దోముదాల మంజుల సిర్గ ఉమ ,వనజులు పతాక ఆవిష్కరణలో పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**లక్ష్మణ చాంద, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం రోజున 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జెడ్డి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన యోధుల త్యాగాలు మరువలేనివని, దేశం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించిన మహనీయుల రుణం మనం ఎప్పటికీ తీర్చలేమని, కానీ వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జెడ్డి మహేష్, పాత్రికేయులు గుడిసె రాజేందర్, గోలి గంగాధర్, కే వెంకటేశ్వరరాజు, రాజా గౌడ్, మెట్టు ప్రసాద్, నరేష్, పోశెట్టి, ముత్యం, ఈశ్వర్, శేఖర్ పాల్గొన్నారు.

## ఉత్తమ మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ గా గాజుల శ్రీ వర్ష



**ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీకి చెందిన జూనియర్ అసిస్టెంట్ గాజుల శ్రీవర్ష ఉత్తమ ఉద్యోగిగా జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వ చీఫ్ విప్ వేముల వీరేశం చేతుల మీదుగా ప్రశంస పత్రం పొందారు కార్యక్రమంలో ఆర్డీవో రెవెన్యూ కిషోర్ కుమార్ ఎస్పి సాయికిరణ్ ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు పత్రం పొందిన శ్రీ హర్షని ఖానాపూర్ మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు అభినందించారు

## నల్ల పోచమ్మను దర్శించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్



**ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో పవిత్ర ఉత్తర వాహిని గోదావరి నది తీరం గాంధీనగర్ వెంకోని వాగు సమీపంలో భక్తాదులచే నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయ వార్షికోత్సవంలో అమ్మవారిని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు కార్యక్రమంలో కౌన్సిలర్ బొప్పరపు సత్యవతి పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ నాయకులు ప్రకాష్ గౌడ్ బత్తుల లక్ష్మి నారాయణ ఆలయ కమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మణ చాంద గ్రామపంచాయతీలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**లక్ష్మణ చాంద, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కవిత రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన యోధుల త్యాగాలను కొనియాడారు. దేశం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించిన మహనీయుల రుణం మనం ఎప్పటికీ తీర్చలేమని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, బీజేపి నాయకులు అడ్వాల రమేష్, ఉప సర్పంచ్ లక్కల వర్ష రవి, గుడ్ల రంజిత్,మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, పంచాయతీ సెక్రటరీ సుధాకర్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాగభూషణ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బాసర, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి)**బాసర మండల కేంద్రంలోని నాగభూషణ విద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ వేణు గుప్తా, ప్రిన్సిపల్ బాబురావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు వేసిన వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉపన్యాసాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులకు స్వాతంత్ర్య కోసం పోరాడిన నాయకుల గురించి వివరించారు. వారు చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు దేశ భక్తి కలిగి ఉండాలని సూచించారు.

## హంస వాహిని పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బాసర, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలోని హంసవాయిని విద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కిషోర్ దేశాయ్ ప్రిన్సిపల్ ఓంకార దేశాయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు వేసిన వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉపన్యాసాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులకు స్వాతంత్ర్య కోసం పోరాడిన నాయకుల గురించి వివరించారు. వారు చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు దేశ భక్తి కలిగి ఉండాలని సూచించారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన మాజీ సర్పంచ్ సతీశ్వర్ రావ్



**బాసర ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ లోని బీజేపీ స్టేట్ ఆఫీస్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మరియు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావును మర్యాద పూర్వకంగా కలిసి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బాసర మాజీ సర్పంచ్ జూ సతీశ్వర్ రావు త్వరలో బాసర సరస్వతి అమ్మ వారి దర్శనానికి బాసర రావాలని కోరిన వెంటనే సానుకూలంగా స్పందించి త్వరలో అమ్మవారి దర్శనానికి బాసరకు వస్తామని తెలిపిన కేంద్ర మంత్రి బండి సంజయ్,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావ్,సానుకలంగ స్పందించి బాసరకు వస్తాము అనడంతో సంతోషం వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్ సతీశ్వర్ రావ్ .

## మచ్కల్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**ఎమ్మెల్యే రామారావు పటేల్**



**బాసర ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామంలో సాహిత్య సామ్రాట్ అన్న బహు సాటే గారి జయంతి వేడుకలను స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన భవనాన్ని ప్రారంభించా రు. మహిళా సంఘాల కార్యకలాపాలకు ప్రత్యేక భవనం అందుబాటులోకి రావడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలోని పాఠశాలలో రూ.9 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడకు భూమిపూజ నిర్వహించారు. పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయితే విద్యార్థుల భద్రతతో పాటు పాఠశాల పరిసరాల అభివృద్ధికి దోహదప డుతుందని పేర్కొన్నారు.అలాగే పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కళావేదికను ప్రారంభించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సాంస్కృతిక, కళా ప్రతిభను వెలికితీసేందుకు కళావేదిక ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించడం అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒకేరోజు గ్రామంలో జయంతి వేడుకలతో పాటు మహిళా సమైక్య సంఘ భవనం, పాఠశాల ప్రహరీ గోడకు భూమిపూజ, కళావేదిక ప్రారంభోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేసి మౌలిక వసతులను మెరుగుపరచాలని వారు కోరారు.కార్యక్రమంలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు , మండల సీనియర్ నాయకులు , గ్రామ ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భద్రతతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు
నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
పాల్గొన్న జిల్లా కలెక్టర్ ,మంచిర్యాల ఎమ్మెల్యే, పెద్దపల్లి ఎం పి, అధికారులు





**మంచిర్యాల, 15, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రజలకు మరింత పారదర్శకంగా, అవకతవకలకు తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు క్యూఆర్ కోడ్ భద్రతతో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు)హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి పెద్దపల్లి ఎం .పి. గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి బ్రహ్మారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్‌లతో కలిసి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు దూసుకెళ్తుందని తెలిపారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. మంచిర్యాల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఈ విజయానికి జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల కృషి అభినందనీయమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ క్రమంలో మంచిర్యాల జిల్లాలో లబ్ధిదారులకు కార్డులు అందించడం ఆనందంగా ఉందన్నారు. పెద్దపల్లి ఎ.పి. గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రజలకు ప్రాథమిక సౌకర్యాల కోసం ఇబ్బందులు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గణనీయమైన పురోగతి సాధిస్తున్నామని, ర్యాంకింగ్‌లో 2వ స్థానంలో, విద్యార్థుల నమోదు విషయంలో మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1 కోటి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తున్నామని, కొత్త సాంకేతికతతో రూపొందించిన ఈ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పారదర్శకంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆరు గ్యారంటీల అమలులో స్మార్ట్ కార్డులు కీలకంగా మారనున్నాయని, రాష్ట్రంలో ప్రజాపాలన నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్‌తో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా 100 మంది లబ్ధిదారులకు కార్డులు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తోందని, రైతులు పండించిన సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు



క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో నూతనంగా 40,456 రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, రేషన్ కార్డు ద్వారా అర్హులైన లబ్ధిదారులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, సాంకేతికత ఆధారంగా సేవలు అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. అట్టడుగు వర్గాల ప్రజలకు ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వ పథకాలు అందించేందుకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించడం జరిగిందన్నారు. సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కొనసాగింపుగా మంచిర్యాల జిల్లాలో 100 మంది లబ్ధిదారులకు కార్డులను అందించడం జరిగిందని, మండలాల వారీగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు, మహిళలకు ప్రాధాన్యతనిస్తూ వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, మంచిర్యాల నియోజకవర్గంలో పంటల ఉత్పత్తి ఊహించని విధంగా పెరిగిందని, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. పెన్షన్లకు సంబంధించి వృద్ధాప్య పెన్షన్ మినహా ఇతర కేటగిరీలకు ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు జారీ చేయడమే కాకుండా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో పలు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రజలు, రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా, వేగంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా అర్హులకు అందజేయడంలో స్మార్ట్ రేషన్ కార్డులు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## బాసర లోని ప్రభుత్వ బాలికల పాఠశాల లో ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు.

ట్రిబుల్ ఐటీ సీట్ సాధించినందుకు పారితోషకం అందించిన వ్యాపారవేత్త లక్ష్మీకాంత్



**బాసర ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** బాసర మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న స్థానిక నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు... పేరెంట్స్‌ని అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...బాలికల పాఠశాల నుండి బాసర లో సీటు సాధించిన ఫిర్దోస్ భాను, పావని, హరిత లను ఘనంగా సన్మానించి పారితోషికం అందించిన ప్రముఖ వ్యాపార వేత్త లక్ష్మీకాంత్ పాంపట్ వార్..పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు విద్యార్థులకు అందజేశారు. పాల్గొన్న మాజీ లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ జంగం మల్లన్న, విశ్రాంత ఉపాధ్యాయులు దేవిదాస్, ఇతర నాయకులు. పాల్గొన్నారు

## చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ యాదవ్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు



**నేరడిగొండ, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నేరడిగొండ మండలం కుమారి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల సతీష్ యాదవ్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం పరిధిలో జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్‌గా బాలల హక్కుల పరిరక్షణకు అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా సంక్షేమ అధికారులు సతీష్ యాదవ్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా బాల్యవివాహాల నిరోధానికి సతీష్ యాదవ్ క్రియాశీలకంగా పనిచేశారు. 'ఆపరేషన్ ముస్కాన్', 'ఆపరేషన్ స్మైల్' కార్యక్రమాల ద్వారా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయడంతో పాటు బిచ్చమెత్తుకునే పిల్లలు, అనాథ పిల్లలను గుర్తించి శిశు గృహాలు, బాల సదనాలకు తరలించడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే పోక్సో కేసుల్లో బాధిత బాలలకు న్యాయం అందేలా వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరుపరచడంతో పాటు, పోక్సో చట్టంపై జిల్లాలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. బాలల సంరక్షణ, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించడం పట్ల జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, మహిళా సాధికారత విభాగం, 'సఖి' కేంద్రం సిబ్బంది సతీష్ యాదవ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ప్లాస్టిక్ ను నిషేధిస్తూ లక్ష్మణ చాంద గ్రామపంచాయతీలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు

### గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు



**లక్ష్మణ చాంద, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** వాతావరణాన్ని కాలుష్యం చేసే ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని లక్ష్మణ చాంద గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు అన్నారు. శనివారం రోజున స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వారు స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేసి స్టీల్ ప్లేట్లను ఉపయోగించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు ప్లాస్టిక్ ను ఫంక్షన్ హాళ్లలో,హోటల్లలో, ఇండ్లలో, శుభ కార్యాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలలో కూడా ఉపయోగించ వద్దని, అన్నారు. ఏవైనా శుభకార్యాలు ఉంటే ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి స్టీల్ బ్యాంకు ను ఉపయోగించుకొని వాటిని శుభ్రంగా కడిగి గ్రామపంచాయతీ కార్యాలయానికి ఇవ్వాలని అన్నారు.ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి స్టీల్ ప్లేట్లను గాని, గ్లాసులను గాని విరాళంగా గ్రామపంచాయతీ కార్యాలయానికి ఇవ్వవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, బీజేపీ నాయకులు అద్వల రమేష్, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, ఉప సర్పంచ్ లక్కల వర్షా రవి, కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సోనాల మండల కేంద్రంలో వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సోనాల ఆగస్టు 15 ప్రజాజ్యోతి:** సోనాల మండల కేంద్రంలో 80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం రోజున ఎంతో ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు కన్నులపండువగా సాగాయి.

**ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ**

తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మల్లేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ రత్నాకర్ రావు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ "మహనీయుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని" పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కుమారి గ్రామంలో ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**నేరడిగొండ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**మండలంలోని కుమారి గ్రామంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న , ఉప సర్పంచ్ ఆడేపు రవి, పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్ మరియు వార్డు సభ్యులు కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, ప్రసంగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దత్త హరి, గ్రామ వార్డు సభ్యులు, మాజీ జెడ్పిటిసి గడ్డం భీమ్ రెడ్డి, వాటర్ ప్లాంట్ చైర్మన్ చంద్ర సోమ్ రావు , దుర్గి మురళి గౌడ్, కారోబార్ రాజు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సాత్నాల మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**అదిలాబాద్ టౌన్,ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి )** సాత్నాల మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు.సాత్నాల బీజేపీ మండల జడ్పిటిసి ఇన్చార్జ్ పోతురాజు రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన యోధుల త్యాగాలను కొనియాడారు దేశం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిన మహనీయులైన మనం ఎప్పటికీ తీర్చలేమని వారి ఆశ్రయ సాధన కో సం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఈకార్యక్రమం లో ఉగ్గే వసంత్ పంద్రా రాము రాథోడ్ దినేష్ స్వామి, నర్సింగ్, రామారావు, రాము, తిరుపతి, సంజు, సంతోష్,బాలు, గంగన్న, నగేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బాసర ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టౌన్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ దేశముఖ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐజజ వైస్ ప్రెసిడెంట్ మమ్మాయి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాసర కాంగ్రెస్ పార్టీగా ఆస్టం దేవన్న ను ఏకగ్రీవంగా ఎన్నుకుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు దేశముఖ్, జలీల్, కలీల్, శ్రీను పటేల్, నాగరాజు, జంగం రాజేందర్, బాశెట్టి శ్యామ్, వార్డు సభ్యులు నానం సాయిలు, ఫరూఖ్, అశోక్, గంగాధర్, చైర్మన్ బాబా, చెంచుల గంగాధర్, హైమద్, అశోక్, గద్దల దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం... విద్యార్థులకు ప్రోత్సాహకం



**నేరడిగొండ ఆగస్ట్ 15 ( ప్రజా జ్యోతి ):** స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతిలో మొదటి స్థానం రెండవ స్థానం లో ఉత్తమ మార్కులు సంపాదించిన విద్యార్థులకు మండల కేంద్రంలోని రాజశేఖర్ రెడ్డి వారి నాన్న లింగారెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు 5000 రూపాయల బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్ సింగ్, వార్డు మెంబర్లు కవితా సంతోష్, దినేష్ ,రితీష్, గ్రామ పెద్దలు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత మాతకు జై' అంటూ నినాదాలు చేస్తున్న చిన్నారులు




**దిలావర్ పూర్ , ఆగస్టు 15,( ప్రజాజ్యోతి ).**దిలావర్ పూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పసి నవ్వులతో సందడి చేస్తూ 'భారత మాతకు జై' అంటూ నినాదాలు చేశారు. చిన్నారులు ఒకే రకమైన దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అభం శుభం తెలియని పసి మనసులతో మువ్వన్నెల జెండాను ఎగురవేసి ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. జాతీయ జెండాను చూసి చిన్నారులు మురిసిపోయారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల టీచర్లు, ఆయమ్మలు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఆదిలాబాద్ రాజీవ్ జ్యోతి సద్భావనా యాత్రకు ఘన స్వాగతం

**దేశ సమైక్యత, మత సామ రస్యం, సోదరభావం, శాంతి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకె ళ్లడమే యాత్ర లక్ష్యం**

**డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 15, (ప్రజా జ్యోతి )** మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జ్ఞాపకార్థం ప్రతి ఏటా తమి ళనాడులోని శ్రీ పెరంబు దూ రు నుంచి న్యూఢిల్లీ వరకు నిర్వహించే రాజీవ్ జ్యోతి సద్భావనా యాత్ర' శుక్రవా రం రాత్రి 9:30 నిమిషాలకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంది.ఈ సందర్భంగా ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షు లు డా. నరేష్ జాదవ్ యా త్రకు ఘన స్వాగతం పలికా రు. యాత్రలో పాల్గొన్న నా యకులు, కార్యకర్తలకు ఆ త్మీయంగా స్వాగతం పలికి రాజీవ్ గాంధీ జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ సం దర్భంగా డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ, దేశ సమైక్య త, సోదరభావం, మత సా మరస్యం, శాంతి స్థాపన కో సం రాజీవ్ గాంధీ చేసిన కృ షి చిరస్మరణీయమని అ న్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహానేత లి రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.శ్రీపెరంబుదూరులోని రాజీవ్ గాంధీ స్మారక స్థలి నుంచి ప్రారంభమైన ఈ యాత్ర తమిళనాడు, తెలం గాణతో పాటు పలు రాష్ట్రా ల మీదుగా సాగుతూ ఆగస్టు 20వ తేదీన న్యూఢిల్లీకి చేరుకోనుందని తెలిపారు. సుమారు ఏడు రాష్ట్రాల మీ దుగా కొనసాగుతున్న ఈ యాత్ర తెలంగాణలో హైద రాబాద్ గాంధీ భవన్, నిజా మాబాద్ మీదుగా ఆదిలా బాద్‌కు చేరుకుందని పేర్కొ న్నారు.ఆదిలాబాద్‌లో రాత్రి బస అనంతరం ఆగస్టు 15 న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎస్ టియు భవన్ ఎదురుగా ఉన్న నూతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పాల్గొని, అనం తరం



తదితర ప్రాంతాలను సందర్శిస్తూ యాత్ర ముందుకు సాగుతుందని డా. నరేష్ జాదవ్ తెలిపారు.జాతీయ సమైక్యత, మత సామర స్యం, సోదరభావం, శాంతి, ఉగ్రవాద వ్యతిరేకత వంటి రాజీవ్ గాంధీ సందేశాలను ప్రతి ఒక్కరికీ చేరవేయడమే రాజీవ్ జ్యోతి సద్భావనా యాత్ర లక్ష్యమని ఆయన అన్నారు.యాత్ర న్యూఢిల్లీకి చేరుకున్న అనంతరం వీర్ భూమి/రాజీవ్ భూమి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాజీవ్ జ్యోతి అందజేయను న్నట్లు తెలిపారు. రాజీవ్ గాంధీ త్యాగం, సేవలు, దేశ నిర్మాణంలో ఆయన అందిం చిన విశేషమైన కృషిని నేటి యువతకు తెలియజేయా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డా. నరేష్ జాదవ్ పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలు, దేశ సమైక్యత మరియు సద్భావన సందే శాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ భాగస్వా ము లు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సం జీవ రెడ్డి, మాజీ డీసీసీ అ ధ్యక్షులు సాజిద్ ఖాన్, ఓబీ సీ జిల్లా ప్రెసిడెంట్ అంబకం టి అశోక్,మాజీ టౌన్ ప్రెసి డెంట్ గుడిపెల్లి నగేష్, నా యకులు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏళ్లు గడిచినా ఆదివాసులకు అందని విద్య



**తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షు డు గోడం గణేష్**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 15, (ప్రజా జ్యోతి )** స్వాతంత్ర్య సిద్ధించి 80 సం వత్సరాలు గడిచిపోయిన ప్పటికీ ఆదివాసులకు విద్య ను అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్ ఆరోపించారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని మావల మండలం కొమరంభీం కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కొమరం భీమ్ కాలనీ స్కూల్ టీచర్ ఏ.దేవత కొమురం భీం కాలనీ ఆదివాసీలతో కలసి ఘనంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా వచ్చిన తు డుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా కేంద్రం లోని మావల మండలం కొ మురం భీం కాలనీలో ఆదివాసి పిల్లల కోసం ఏడాది కిందట టిడబ్ల్యుపిఎస్ కంటైనర్ పాఠశాలను ఐటిడిఎ ద్వారా ఏర్పాటు చేశారు. ఇందులో 1,వ 2,వ తరగ తులలో 18 నుండి 20 మంది వరకు విద్యార్థిని విద్యా ర్థులు చదువుతున్నారు. సంవత్సరాలు గడిచిపోతున్నాఈ ఒడికి (యూని ఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) నెంబర్ లేక విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, దుస్తులు ఇతర సౌకర్యాలు అందడం లేదని గోడం గణేష్ పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. మరో వైపు యుడైస్ నంబర్ లేక పోతే ప్రాథమిక విద్యా భా ష్యం పూర్తయ్యాక ఉన్నత చదువులకు వెళ్లాలంటే టీ, సీ కూడా ఇవ్వని పరిస్థితి నె లకుంటుందని గోడం గణేష్, నిరుపేద ఆదివాసీ పిల్లల త ల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తె లంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, వెంటనే స్పం దించి టి డబ్ల్యు పిఎస్ కొమరం భీమ్ కాలనీకి యుడైస్ నెంబర్ కేటాయించి నిరుపేద ఆదివాసి విద్యార్థి ని విద్యార్థులను ఆదుకోవాలని ఆదివాసి హక్కుల పో రాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోగోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్య క్షులు తో పాటుగా ఏ దేవత స్కూల్ టీచర్, అర్కా శేషా రావు రాష్ట్ర కార్యదర్శి,, ఉయిక ఇందిరా మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఆత్రం గణపతి డివిజన్ అధ్యక్షులు, తోడసం ప్రకాష్,కుంరం గోవింద్, వెడ్మ మాన్కు బాయి విద్యార్థుల తల్లిదండ్రులు కొమరం భీమ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సిరికొండ లోడిజిటల్ రేషన్ కార్డుల పంపిణి



**సిరికొండ, ఆగష్టు 15, (ప్రజా జ్యోతి )** సిరికొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ రేషన్ కార్డులనుసిరి కొండ రేషన్ దారులకు శనివారం సిరికొండ తహసీల్దార్ ఉపేం దర్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సిరికొండసర్పంచ్ బొడ్డు దత్తాత్రి , ఉప సర్పంచ్ తోకల రాజు, సిరి కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం లక్ష్మన్, మైనారిటీ చైర్మన్ ఎండీరం జాన్, ఐఎన్ టీయుసి అధ్య క్షుడు జెల్ల సతీష్, మండలం సీనియర్ అసిస్టెంట్ ఉమాదే వి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, జిపిఓ రాజేందర్, గ్రామస్తులు షేక్ ఐదార్, మజ్జు, నిశత్, రేషన్ డీలర్ రా థోడ్ జైపాల్ పాల్గొన్నారు.

## ఎందరో మంది మహనీయు ల ప్రాణ త్యాగాల ఫలితమే స్వతంత్ర భారతం

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**జిల్లా ప్రజలకు 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ**

**క్యాంపు కార్యాలయంలో, పోలీస్ ముఖ్య కార్యాలయంలో త్రివర్ణ పతాకాని ఎ గురవేసిన జిల్లా ఎస్పీ**

**తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో ముందుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది**

**భావితరాలకు స్వతంత్ర పో రాట విశేషాలను తెలియజేయాలి**



**ఆదిలాబాద్ బ్యూరో,( ప్రజా జ్యోతి )** ఎందరో మంది మహనీయుల ప్రాణత్యాగాల ఫలితమే స్వతంత్ర భారతమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అ న్నారు. శనివారం స్థానిక జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాల యంలో, పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ స్వాతంత్ర దినోత్సవ సంద ర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి సిబ్బందికి శుభా కాంక్షలు తెలియజేశారు. మొదటగా జాతీయ గేయాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏ ర్పాటుచేసిన గౌరవ వంద నాల నడుమ, జాతీయ గీ తాన్ని ఆలపిస్తూ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మా ట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రావడానికి కారణం ఎందరో మంది మహ నీయుల ప్రాణత్యాగమని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు సిబ్బంది దేశానికే గర్వకారణం గా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి ది శగా అడుగులు వేస్తున్న సం దర్భాన్ని గుర్తుచేశారు. సి బ్బంది అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తె లియజేస్తూ సిబ్బందికి మి ఠాయిలు పంచి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘ నంగా నిర్వహించారు. జిల్లా ప్రజలకు పోలీసు సిబ్బందికి 80 వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశా రు. భావితరాల ప్రజలకు స్వతంత్ర పోరాటంలో జరి గిన విశేషాలను తెలియజే స్తూ పోరాట ప్రతిమ స్ఫూ ర్తిని ప్రతి ఒక్కరిలో తెలియ జేసే విధంగా వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీలు పి మౌ నిక ఐపిఎస్, బి సురేందర్ రావు, ఉట్నూర్ ఎఎస్పీ రు త్విక్ సాయి కొట్టే ఐపిఎస్, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, ఎన్ వెంకట నరసయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, చంద్రశేఖర్, సీసీ కొండరాజు, సిఐలు, ఎస్సై లు సిబ్బంది రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

**నూతన డిజిటల్ రేషన్ కార్డులతో ప్రజలకు అన్ని విధాలుగా మేలు**

**ప్రభుత్వ విప్ వేముల వీరేశం**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 15 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లా సోన్ మండలం కడ్తాల్ సమీపంలోని సాగర్ కన్వెన్షన్‌లో శనివారం సాయంత్రం నూతన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందాలనే ఉన్నతమైన లక్ష్యంతో ఈ కొత్త డిజిటల్ రేషన్ కార్డుల రూపకల్పన జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 49 వేల 313 నూతన డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. పారదర్శకమైన పాలన అందిస్తూ, రేషన్ కార్డును కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా, ప్రభుత్వ పథకాలన్నింటికీ ఒక నమ్మకమైన గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించి ప్రతీ ఇంట్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, సంక్షేమ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేస్తోందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను ప్రభుత్వం అత్యంత సులభతరం చేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలంతా ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషన్ బియ్యాన్ని బయట అమ్ముకోకూడదని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. రేషన్ బియ్యం ప్రజలందరికీ చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, ప్రజలకు అందించే రేషన్ బియ్యంలో కేంద్ర ప్రభుత్వం సహకారం ఉందని గుర్తు చేశారు. రేషన్ కార్డులు ఎన్నో ప్రభుత్వ పథకాలకు ప్రామాణికమని చెప్పారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ తో ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు.అనంతరం జిల్లాకు చెందిన పలువురు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, సర్పంచ్ గుర్రం రాము, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లో కన్నుల పండుగగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





## పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహణ

## జాతీయ పతాకాన్ని ఆవిష్క రించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 15, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఆదిలాబాద్ పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శని వారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ ష బ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.వేడుకలకు వచ్చిన ప్రభుత్వ సలహాదారుకు జిల్లా అధికారులు పూల మొక్క అందించి ఘన స్వాగతం పలికారు. జాతీయ గీతం, రాష్ట్ర గీతాలాపన అనంతరం కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా మహ మ్మద్ షబ్బీర్ అలీ మాట్లా డుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప నిచేయడం వల్ల ఆదిలాబా ద్ జిల్లా పలు రంగాల్లో ముందంజలో నిలుస్తోందని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తి తో మరింత అంకితభావం తో పనిచేసి జిల్లా అభివృద్ధి కి తోడ్పడాలని సూచించా రు.ఈ వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించి న దేశభక్తి గేయాలు, సాంస్కృతిక ప్రద ర్శనలు ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకున్నాయి. అనం తరం ప్రభుత్వ సలహాదారు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు కలిసి విధి నిర్వహణలో విశిష్ట ప్రతిభ కనబరిచిన వివిధ శాఖ ల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా ప త్రాలు అందజేశారు. అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయని, ప్రజాసేవలో ఇదే నిబద్ధత కొనసాగించాలని ఆకాంక్షించారు. సాం స్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసా పత్రాలతో సత్కరించి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన అభివృద్ధి ప్రదర్శన స్టాళ్లను సందర్శించి పరిశీ లించారు. పోలీస్ శాఖ నిర్వ హించిన ఆకర్షణీయ పరేడ్ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మ న్ మల్లెపూల నర్సయ్య, అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, ఏ ఎస్పీలు మౌనిక, రుత్విక్ సాయి కోటే, డి ఎఫ్ వో చిన్న విశ్వనాథ్ భూసా రెడ్డి, ఆర్డీఓ జగదీ శ్వర్‌రావు, వివి ధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థు లు, ప్రజలు పాల్గొ న్నారు.

## ఉట్నూర్ ఐటీడీఏలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలు



**ఆదిలాబాద్ బ్యూరోఆగస్టు 15( ప్రజా జ్యోతి )**ఉట్నూర్ ఐటీడీఏ ప్రాంగణం లో 80వ స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఖానాపూర్ ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు, అడిషన ల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మనో హర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భం గా నాయకులు, అధికారు లు జాతీయ జెండాను ఆవి ష్కరించి వందనం సమర్పిం చి జాతీయ గీతం ఆలపిం చారు. అనంతరం ఏజెన్సీ పరిధిలోని గిరిజన ప్రాంతా ల్లో నిరుపమాన వైద్య సేవ లందించిన వైద్య శాఖ సి బ్బందికి పురస్కారాలు అం దజేశారు. ఏజెన్సీ చుట్టుప క్కల మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రజారోగ్యం కో సం అంకితభావంతో పనిచే సిన వైద్యులు, సిబ్బందితో కలిపి మొత్తం 24 మందికి అతిథుల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు (అవార్డులు) అందజేసి అభి నందించారు.గిరిజన ప్రాం తాల సమగ్ర అభివృద్ధి కి, ముఖ్యంగా ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అం దించడానికి ప్రభుత్వం ఎల్ల ప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధి కారులు, వైద్య శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధు లు మరియు పెద్ద సంఖ్యలో ప్ర జలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో 108 సిబ్బందికి ప్రశంసా పత్రం అందజేత



**ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి )** 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో విశిష్ట సేవలు అందించిన 108 సిబ్బందికి తిరుపతికి ప్రశంసా పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఎస్పీ తదితరులు పాల్గొని 108 సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడంలో 108 సిబ్బంది చేస్తున్న కృషిని అధికారులు ప్రశంసించారు.ఈ సందర్భంగా ఈఎంటి తిరుపతి కి ప్రశంసా పత్రం అందజేశారు. అలాగే జిల్లా సూపర్‌వైజర్ లింగాచారిని అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.విశిష్ట సేవలను గుర్తించి ప్రశంసా పత్రం అందజేయడం పట్ల 108 సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## స్వాతంత్ర్య దినోత్సవ కానుక: నాగాలక్ష్మికి కొత్త రేషన్ కార్డు అందజేత



**బాసర ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా బాసరలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా లబ్ధిదారురాలు భూమనోళ్ల నాగాలక్ష్మి కి కొత్త రేషన్ కార్డు అందింది. మండల రెవెన్యూ అధికారి పవన్ చంద్ర చేతుల మీదుగా ఆమె ఈ కార్డును అందుకున్నారు. పండుగ రోజున తనకు రేషన్ కార్డు రావడంపై నాగాలక్ష్మి సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా అమలు చేస్తున్న డిజి టల్ ఫుడ్ సెక్యూరిటీ (స్మార్ట్ రేషన్) కార్డుల పంపిణీ కా ర్యక్రమం శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని ఎస్టీ యూ భవన్‌లో ఘనంగా ని ర్వహిం చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంద ర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభు త్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ముఖ్య అతి థిగా హాజరై అర్హులైనలబ్ధి దారులకు డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేనివిధంగా కేవలం తెలంగాణలోనే తెల్లరేషన్ కార్డులను ప్రభు త్వం అందిస్తోందని, ఈ ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిదేనని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆరు గ్యా రంటీల అమలుతో ప్రతి కు టుంబానికి భరోసా కల్పిస్తు న్నామని అన్నారు. జిల్లాలో మొత్తం 2.26 లక్షల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమా న్ని దశలవారీగా చేపట్టామ ని, తొలి విడతలో అర్హులైన లబ్ధిదారులకు డిజిటల్ కా ర్డులను అంద జేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఆది లాబాద్ జిల్లా రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని, ఎయిర్‌పోర్టు, రక్షణ అకాడ మీలు, సైనిక పాఠశాలల ఏ ర్పాటు ద్వారా ఉపాధి అవ కాశాలు పెరిగి జిల్లా సమ గ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని విశ్వాసం వ్య క్తం చేశారు. పార్లమెంట్ సభ్యుడు గోడం నగేశ్ మాట్లాడుతూ, ఏ ప్రభుత్వం కూడా అర్హులైన పేదలను సంక్షేమ పథకాల నుంచి తొల గించే ఉద్దేశంతో పనిచేయదని స్ప ష్టం చేశారు. ప్రస్తుతం ఆర్థి కంగా స్థిరపడిన వారు స్వచ్ఛందంగా రేషన్ కార్డులను వదులుకుంటే నిజమైన పేద లకు మరింత ప్రయోజనం చేకూరుతుందని సూచించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యా ప్తంగా పేదల సంక్షేమం కోసం భారీగా సబ్సిడీ బియ్యం అందిస్తోందని పేర్కొంటూ, రాజకీయాలకు అతీతంగా జిల్లా అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలు పునిచ్చారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి న ఆరు గ్యారంటీలలో భా గంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 35 వేలకుపైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయ డంతో సుమారు 70 వేల మందికి లబ్ధి చేకూరిందని తెలిపారు. లబ్ధిదారులకు నాణ్యమైన సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, కా ర్డుదారులు 'తెలంగాణ రేషన్' మొబైల్ యాప్ ద్వారా తమ వివరాలను తెలుసు కోవచ్చని చెప్పారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో 1983కు ముందే కిలో బియ్యాన్ని రూ.2కు అందించిన స్వర్గీయ నందమూరి తారక రామారావును ఈ సందర్భంగా స్మరించుకున్నా రు. ప్రస్తుతం కేంద్ర ప్రభు త్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ పథకానికి వేల కోట్ల రూపాయలు కేటాయిస్తోందని పే ర్కొన్నారు. ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల పోస్టులను వెం టనే భర్తీ చేసి యువతకు ఉపాధి కల్పించాలని, మా రుమూల ప్రాంతాల ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు లే కుండా రేషన్ పంపిణీ జరి గేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ మా ట్లాడుతూ, రేషన్ కార్డు ప్రతి పేద కుటుంబానికి అత్యంత అవసరమైన పత్రంగా అభి వర్ణించారు. ఇది నిరంతర ప్రక్రియ కాబట్టి రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను అం దరూ సమర్థించాలని అన్నారు. మారుమూల గ్రామాల్లో రేషన్ దుకాణాల దూరాన్ని తగ్గించేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించడం బాధాకరమని, అర్హత లేనివారు స్వచ్ఛందంగా కార్డులను వదులుకో వాలని విజ్ఞప్తి చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ప్రతి పేదవా డు మూడు పూటలా తిండి తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలని సూ చించారు. మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులను లబ్ధి దారులు సద్వినియోగం చే సుకోవాలని, ఎలాంటి దుర్వి నియోగానికి తావివ్వకుండా బాధ్యతగా వినియోగించా లని కోరారు. ప్రభుత్వం ఆ రు గ్యారంటీలను దశలవారీ గా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్ ఎస్ చిత్రు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, డిఎస్ఓ నందిని, డిఎం సు ధారాణి, వివిధ శాఖల అధి కారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# న్యాయవాదులచదరంగం పోటీల్లో జడ్జిచే బహుమతి ప్రధానం

ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి )80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో భాగంగా జరిగిన చదరంగం పోటీల్లో అడ్వకేట్ నరేంద్రనాథ్ ప్రథమ బహుమతి సాధించారు. ప్రథమ బహుమతిని ఖానాపూర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భవిష్య చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టేరి రాజశేఖర్ మాట్లాడుతూ, న్యాయవాదులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ ఐదు వెంకటేష్, న్యాయవాదులు రాజశేఖర్ శర్మ, సిలివేరి వేణుగోపాల్, కదార్ల వెంకటేష్, రాపెల్లి రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. చదరంగం పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన



అడ్వకేట్ నరేంద్రనాథ్‌ను బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవా దులు సిబ్బంది అభినందించారు.

## పార్డి ( కె )లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సోనాల, ఆగస్టు 15( ప్రజాజ్యోతి ):సోనాల మండలంలోని పార్డి ( కె ) గ్రామ పంచాయతీ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. సర్పంచ్ చౌహాన్ వినోద్ సింగ్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యా జ్యోతి పథకం కింద కెనరా బ్యాంక్

విద్యార్థులకు ఆర్థిక సాయం



ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యో తి) విద్యాజ్యోతి పథకం కింద స్థానిక కెనరా బ్యాంక్,విద్యార్థులకు విద్యా జ్యోతి పథకం ద్వారా ఖానాపూర్ మండలంలోని బీర్ నంది జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో 6 నుండి 10వ తరగతి విద్యార్థుల కు తరగతి కి ఒక్కరికి 6 నుండి 7వరకు 3వేలు ,8 నుండి 10 వరకు5వేలు చొప్పున విద్యార్థినిలకు స్కాలర్షిప్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మేనేజర్ సాయికృష్ణ,బీర్నంది, రంగపేట సర్పంచ్ లు నవీన్ యాదవ్,పెట్టెం రాధ శేఖర్, ఉప సర్పంచ్ రాకేష్, కార్యదర్శి దేవేందర్ రెడ్డి వార్డ్ మెంబెర్స్ జి ఎల్ వి వర ప్రసాద్ , ప్రధానోపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఉషోదయ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సోనాల, ఆగస్టు 15 ( ప్రజాజ్యోతి ):సోనాల మండల కేంద్రంలోని ఉషోదయ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇర్ల గంగాధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమరవీ రుల త్యాగఫలమే నేటి మన స్వేచ్ఛ అని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా విద్యార్థులు కష్టపడి చదివి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేవలం చదువే కాకుండా దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించడమే తమ పాఠశాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గేయాలు, నృత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, నరసయ్య, సంజయ్, భూషణ్, సుదర్శన్, వెంకటరమణ, వినోద్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగా లకు ఉచిత కోచింగ్

**నిరుద్యోగ యువతీ యువ కులకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ**

**కోచింగ్ లో పాల్గొనే ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ తప్పనిసరి**

**కోచింగ్ అర్హత పరీక్ష ఆగస్టు 23న డీటీసీ, ఆదిలాబాద్‌లో**

**అర్హులైన అభ్యర్థులకు ఈ నెల 24 నుండి ఉచిత కోచింగ్ ప్రారంభం**

**పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 15, (ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీసు శాఖ ఉద్యోగ నియామకాల్లో ఎస్సై, కానిస్టేబుల్ తదితర పోస్టులకు సి ద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఆదిలాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రాథమిక రాత పరీక్షకు ఉచిత కోచింగ్ అందించనున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఉచిత కోచింగ్‌లో పాల్గొనాలనుకునే అభ్యర్థులు పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్ ద్వారా, లేదా లింక్, లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసు కున్న అభ్యర్థులకు ఆగస్టు 23న ఆదివారం ఉదయం డీటీసీ, ఆదిలాబాద్ (జిల్లా జైలు పక్కన) కోచింగ్ అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులను ఎంపిక చేసి, స్థానిక




ఆదిలా బాద్ డిటిసి (డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్) లో ఈనెల 24వ తారీఖు నుండి నిష్ణాతులైన ప్రైవేటు అధ్యాపకులచే కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు కావలసిన అన్ని అంశాలలో ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఎస్పీ పేర్కొ న్నారు. శిక్షణతో పాటు అభ్యర్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్, నిపుణుల చే మార్గదర్శకత్వం, రాత పరీక్షకు సంబంధించిన ము ఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

# నకిలీ నంబర్ ప్లేట్‌తో ద్విచక్ర వాహనం వినియోగిస్తున్న వ్యక్తి అరెస్ట్



**రిజిస్ట్రేషన్ లేకుండానే వా హనాన్ని నకిలీ నంబర్‌తో సుమారు 6 సంవత్సరాలు గా వినియోగిస్తున్న నింది తుడు**

**నకిలీ నంబర్ ప్లేట్ కలిగిన టివిఎస్ స్పోర్ట్ మోటార్ సై కిల్ స్వాధీనం**

**ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు**

**ఆదిలాబాద్ బ్యూరో, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ టూ టౌన్ పోలీ స్ స్టేషన్ పరిధిలో నకిలీ రిజి స్ట్రేషన్ నంబర్‌తో ద్విచక్ర వాహనాన్ని వినియోగిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. ఆదిలా బాద్ టూ టౌన్ పోలీసుల తనిఖీల్లో భాగంగా అనుమా నాస్పదంగా ఉన్న ఒక టివి ఎస్ స్పోర్ట్ మోటార్ సైకిల్ ను పరిశీలించగా, వాహనం ముందు భాగంలో 15ు0680 నంబర్ ప్లేట్ ఉండ గా, వెనుక భాగంలో ఎలాంటి నంబర్ ప్లేట్ లేకపోవడం గుర్తించారు. వాహన నంబర్ ను పరిశీలించగా సంబంధి త వివరాలు లభించకపోవ డంతో వాహనంపై మరింత విచారణ చేపట్టారు. విచా రణలో వాహనాన్ని వినియోగిస్తున్న వ్యక్తి ఇంతియాజ్ ఖాన్ (47),ఖానాపూర్ అని గుర్తించారు. సుమారు 8 సం వత్సరాల క్రితం ుఊ స్పోర్ట్ మోటార్ సైకిల్‌ను కొనుగోలు చేసినప్పటికీ దానికి రిజిస్ట్రే షన్ చేయించుకోలేదని, వాహనానికి సంబంధించిన తా త్కాలిక రిజిస్ట్రేషన్ నంబర్ 18=0680గా ఉండేద ని పోలీసుల విచారణలో వెల్లడైంది. తరువాత సుమారు 6 సంవత్సరాలుగా ఎలాంటి చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేష న్ లేకుండానే వాహనంపై 15ు0680 అనే నకిలీ నం బర్‌ను ఉపయోగిస్తూ వాహ నాన్ని నడుపుతున్నట్లు నిందితుడు వెల్లడించినట్లు పో లీసులు తెలిపారు. వాహనా న్ని పరిశీలించగా టివిఎస్ స్పోర్ట్స్ గ్రే కలర్ మోటార్ సై కిల్‌గా ఉండి, దాని 1ఎ22020, +1487518గా గు ర్తించారు. నకిలీ నంబర్ ప్లే ట్‌తో ఉన్న వాహనాన్ని పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. నేరాలకు పాల్పడినా, పోలీసుల తనిఖీలు,చలాన్ల నుంచి తప్పించుకునే ఉద్దే శంతో వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా నకిలీ నంబర్‌ను ఉపయోగించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. వాహనాలకు సంబంధించి నకిలీ నంబర్ ప్లే ట్లు ఉపయోగించడం, రిజి స్ట్రేషన్ వివరాలను మార్చ డం లేదా చట్టాన్ని తప్పించు కునే ప్రయత్నం చేయడం చ ట్టవిరుద్ధమని, ఇలాంటి చ ర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలుతీ సుకుంటామని ఆదిలాబాద్ టూ టౌన్ ూనూ, ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు తెలిపారు. వా హన యజమానులు తమ వాహనాలకు చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్, సరైన నంబర్ ప్లేట్ ఉండేలా చూ సుకోవాలని, నకిలీ నంబర్ ప్లేట్లు లేదా అనుమానాస్పద వాహనాల వినియోగంపై పోలీసులకు సమాచారం అందించాలని సూచించా రు.

## స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో గెలుపొందిన క్రికెట్ టీమ్లకు బహుమతులు



**ఖానాపూర్ ఆగస్టు 15( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని తర్లపాడు గ్రామపంచాయతీలో 80 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ సర్పంచ్ పోలంపల్లి సచిన్ కుమార్ తో పాటు గ్రామస్తులు నిర్వహించారు ఇందులో ప్రథమ బహుమతి గ గుండేటి శిరీష్ టీంకు మొదటి బహుమతి గా3వెల 16 నగదు తో పాటు షీల్డ్ అందజేశారు రెండవ స్థానంలో నిలిచిన దాదే పవన్ టీం 2వెల 16 రూపాయల నగదు షీల్డ్ ను సర్పంచ్ పోలంపల్లి సచిన్ కుమార్ సొంత డబ్బులను బహుకరించారు ఇందులో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు క్రికెట్ క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా బిఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ లో ఘనంగా 15 ఆగ స్టు వేడుకలు

ప్రజలకు శుభాకాంక్షలు తె లిపిన మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 15,( ప్రజా జ్యోతి )**ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు 15 ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న ప్రతి ఒక్కరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మొదట శాంతి నగర్‌లోని తన నివాసం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయా చౌకుల్లోని మహాత్మా గాంధీజీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్న జోగు రామన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. పార్టీ శ్రేణుల తో కలిసి మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వి గ్రహాలకు పూలమాలలు వే సి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండా ను ఎగురవేసి గౌరవ వంద నం సమర్పించారు. అలాగే ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్ర మంలో జోగు రామన్న పా ల్గొన్నారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయో ధుల త్యాగాల ఫలితంగానే మనకు స్వేచ్ఛా భారతదేశం లభించిందన్నారు. దేశ స మైక్యత, సమగ్రతను కాపా డుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్య తగా పనిచేయాలని పిలు పునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాల ను ముందుకు తీసుకెళ్లడమే వారికి ఇచ్చే నిజమైన నివా ళి అని పేర్కొన్నారు. తెలం గాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజ ల సంక్షేమం కోసం బీఆర్ ఎ స్ పార్టీ నిరంతరం కృషి చే స్తుందని తెలిపారు. దేశ ప్రజలందరికీ 79వ స్వా తంత్ర్య దినోత్సవ శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కా ర్యక్రమంలో బిఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మ హిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ పట్టణం, పరిసర ప్రాంతాల్లో వరుస ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్



చోరీ చేసిన వాహనాలను వి డిభాగాలుగా మార్చి విక్రయి స్తున్న నిందితులు, రిసీవర్లు అరెస్ట్




**10 మంది నిందితుల అరెస్ట్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**6 ద్విచక్ర వాహనాలు, 21 ఇంజిన్లు, చాసిస్, నంబర్ ప్లేట్లు, భారీగా వాహన విడి భాగాలు స్వాధీనం**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 15, (ప్రజా జ్యోతి )**ఆదిలాబాద్ పట్టణం, పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వా హనాల చోరీలకు పాల్ప డు తూ, చోరీ చేసిన వాహనాలను విడిభాగాలుగా మార్చి విక్రయిస్తున్న ముఠాను ఆదిలాబాద్ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు.జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఆదిలాబా ద్ ఎస్ డి పిఓ ఎల్. జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. సునీల్ కుమార్, సిసి ఎస్ ఇన్‌స్పెక్టర్ పి. చంద్రశేఖర్, ఆదిలాబాద్ వన్‌టౌన్ ఎస్ఐ ఎన్. నాగ నాథ్, సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ క్ర మంలో శనివారం 15-న మధ్యాహ్నం 12 గంటలకు ఆదిలాబాద్ పట్టణంలోని కి ల్లా తిర్పెల్లి ప్రాంతంలో నింది తులు, రిసీవర్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి భారీగా చోరీ వాహ నాలు, ఇంజిన్లు, చాసిస్‌లు ఇతర విడిభాగాలను స్వాధీ నం చేసుకున్నారు.

**అరెస్టయిన నిందితులు**

-1: మహమ్మద్ జుబేర్, వయస్సు 27సంవత్సరాలు, కిల్లా తిర్పెల్లి, ఆదిలాబాద్.

-2: సయ్యద్ ఖలీమ్, వ యస్సు 26 సంవత్సరాలు, కిల్లా తిర్పెల్లి, ఆదిలాబాద్.

-3:సర్దార్-బిన్-మహమ్మద్, వయస్సు 40 సంవత్స రాలు, కిల్లా, ఆదిలాబాద్.

-4: మహమ్మద్ మన్నాన్, వయస్సు 32 సంవత్సరా లు, రామ్‌నగర్, ఆదిలాబా ద్.ఎ-5: షెబాజ్ అలీ, వయ స్సు 42 సంవత్సరాలు, కె ఆర్ కె కాలనీ, ఆదిలాబాద్.

**రిసీవర్లు:**

-6: చిట్యాల సంజీవ్, వయస్సు 39 సంవత్సరాలు, భుక్తాపూర్, ఆదిలాబాద్.

-7: మహ్మద్ గౌస్, వయస్సు 36 సంవత్సరాలు, రవీంద్రనగర్, ఆదిలాబాద్.

-8: షేక్ ఇర్ఫాన్, వయస్సు 28 సంవత్సరాలు, ఖానాపూర్, ఆదిలాబాద్.ఎ-9: షేక్ షోయేల్, వయ స్సు 24 సంవత్సరాలు, తాంసి మం డలం వడ్డాడి గ్రామం.ఎ-10: షేక్ లతీఫ్, వయస్సు 36 సంవత్సరాలు, ఇందిరమ్మ కాలనీ, ఆదిలాబాద్. స్వా ధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు -- 06,ఈ వాహనం ప్రమాదానికి గురైన వాహనం కాగా, నిందితులు ఇం జిన్, చాసిస్ నంబర్లతో పా టు రిజిస్ట్రేషన్ నంబర్‌ను మార్చి -01-జూ-3882 నంబర్‌ను ఉపయోగించిన ట్లు గుర్తించారు.

**ఇతరంగా స్వాధీనం చేసు కున్నవి**

21 ఇంజిన్లు, అందులో 08 సమగ్ర స్థితిలో ఉన్న ఇంజి న్లు, 01 చాసిస్,10 నంబర్ ప్లేట్లు,బైక్ టైర్లు లేని రిమ్స్ -- 25,స్కూటీ రిమ్స్ 11, బైక్ టైర్లతో ఉన్న రిమ్స్ -- 4 1, స్కూటీ టైర్లతో ఉన్న రి మ్స్ 44, సైలెన్సర్లు -- 25, బ్యాటరీలు -- 20, పెట్రోల్ ట్యాంకులు -- 30,టైర్లు లేని బైక్ మ్యాక్ వీల్స్ -- 06, కట్టర్ మెషీన్ -- 01, కట్టర్ బ్లేడ్లు,సుత్తులు -- 02 ఇంజి న్, చాసిస్ నంబర్లు తయా రు చేసేందుకు ఉపయోగిం చే ఆల్ఫాబెట్ పంచ్‌లు ఎ- జడ్, నంబర్ పంచ్‌లు (0-9, 6 మినహా). ప్రాథమిక ద ర్యాప్తులో నిందితులు ఆది లాబాద్ పట్టణం, పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహ నాలను చోరీ చేసి, వాటి ఇం జిన్, చాసిస్ నంబర్లను మా ర్ఫదంతో పాటు నంబర్ ప్లే ట్లను మార్చి వినియోగించ డం, మరికొన్ని వాహనాల ను విడిభా గాలుగా మార్చి విక్రయించడం వంటి కార్య కలాపాలకు పాల్పడి నట్లు పోలీసులు గుర్తించారు.ఈ కేసులో మరింత లోతైన ద ర్యాప్తు కొనసాగుతోందని, చోరీ చేసిన వాహనాలను కొనుగోలు చేసే రిసీ వర్లపై కూడా కఠిన చర్యలు తీసు కుంటామని జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్, ఐపీఎస్ తెలి పారు.ద్విచక్ర వాహనాల యజమానులు తమ వా హనాలను సురక్షిత ప్రదే శాల్లో పార్క్ చేసి, అవసర మైన భద్రతా చర్యలు ఎ టించాలని ఎస్పీ సూచించా రు.ఈ కార్యక్రమంలో ఆది లాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, సిసిఎస్ ఇ న్స్పెక్టర్ చంద్రశేఖర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ గోపికృష్ణ సిసిఎస్ సిబ్బంది వన్ టౌన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

**సోనాల, ఆగస్టు 15 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భ ంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా మండల కన్వీనర్ గాజుల పోతన్న జాతీయ పతాకాన్ని ఎగురవేసి,జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కసిరే పోతన్న మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ మరియు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. మన దేశానికి లభించిన స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయో ధుల ఆశయ సాధనకు, దేశ ప్రగతికి అందరూ కలసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు చౌహాన్ హరి సింగ్, మహమూద్, అమృత రావు పాటిల్, కడార్ల శ్రీనివాస్, భీమ్రావు పాటిల్, రమేష్, కాకాజీ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్‌భవన్‌లో స్వాతంత్ర్య వేడుకలకు జాతీయ ఉత్త మ ఉపాధ్యాయుడికి అరు దైన ఆహ్వానం



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 15, (ప్రజా జ్యోతి )** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, జడ్పీ హెచ్‌ఎస్ తోషం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సంతోష్ కుమార్ భెదొడ్కర్ కు తెలంగాణ రాజ్‌భవన్ నుంచి అరుదైన గౌరవం లభించింది. భారత 80వ స్వా తంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, జానకి శుక్లా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్య క్రమానికి సంపత్ కుమార్ ను ఆహ్వానించారు.గవర్నర్ దంపతుల ఆహ్వానంతో ఆగ స్టు 15న సాయంత్రం రాజ్ భవన్ లాన్స్‌లో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ కార్య క్రమంలో పాల్గొనే అవకాశం ఆయనకు దక్కింది. గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో పనిచే స్తూ సాంకేతిక పరిజ్ఞానం ను సమ్మిళితం చేస్తూ సృజనాత్మకత బోధనతో శాస్త్రీయ ఆలోచనలను ప్రోత్సహిస్తూ, విద్యార్థులను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ, గు ర్తింపు తీసుకురావడంలో సంతోష్ కుమార్ చేస్తున్న కృషికి ఈ ఆహ్వానం ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నారు.జాతీయ ఉత్తమ ఉపాధ్యా యుడిగా రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకున్న సంతో ష్ కుమార్‌కు రాజ్‌భవన్ నుంచి నేరుగా ఆహ్వానం అందడం పట్ల డిఈఓ అది లాబాద్, జడ్పీ హెచ్ ఎస్ తోషం ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీ ణ ప్రాంతంలో విద్యా రంగా నికి, ముఖ్యంగా విద్యార్థుల ఆవిష్కరణలకు ఆయన చే స్తున్న సేవలకు ఇదిసము చితమైన గుర్తింపని వారు అభినందించారు. ఒక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యుడిగా రాజ్‌భవన్‌లో గవర్నర్ నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానం అం దుకోవడం ఎంతో గర్వంగా ఉంది. ఈ గౌరవం నా ఒక్క రిదే కాదు---నా విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, పాఠశాల, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలందరిదీ" అని సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

## బిఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకాంతాచారి జయంతి

**వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి జోగురామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 15, (ప్రజా జ్యోతి )**



ఆదిలాబాద్ పట్టణంలో తెలంగాణ ఉద్యమ తొలి అమరవీరుడు శ్రీకాంతా చారి జయంతి వేడుకలను ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రిజోగు రామన్న పాల్గొని శ్రీ కాంతాచారి చిత్రపటానికి పూలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు. అనం తరం శ్రీకాంతాచారి విగ్రహా నికి పూలమాల వేసి శ్రద్ధాం జలి ఘటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపి రి పోసిన తొలితెలంగాణ అమరవీరుడు శ్రీకాంతాచారి అని కొనియా డారు. తెలం గాణ రాష్ట్ర సాధన కోసం శ్రీ కాంతాచారి చేసిన త్యాగం చిరస్మరణీయమని అన్నారు. కేసీఆర్ సారథ్యంలో తె లంగాణ ఉద్యమాన్ని ముం దుకు తీసుకెళ్లి, శ్రీకాంతాచా రి వంటి అమరవీరుల ఆశయాల సాధన కోసం బీఆర్ ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేసిందని తెలిపారు.అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని, వారి ఆశయా లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవా ల్సిన అవసరం ఉందన్నా రు. తెలంగాణ ప్రజల హ క్కులు, ఆత్మగౌరవం, అభి వృద్ధి కోసం అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగా లని జోగు రామన్న పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, సామనపల్లి నరసింహులు, కొత్తపెల్లి దశరథ్, పులాజి హనుమాన్లు, వెంకట్ స్వామి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.